

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 08-05-2025 | సంపుటి - 24 సంచిక - 06 రూ : 4 | పేజీలు: 8


## ఓఎంసీ కేసులో... ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి చుక్కెదురు

- అక్రమ మైనింగ్ కేసు నుంచి ఆమెకు విముక్తి కల్పిస్తూ...
- తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసిన సుప్రీంకోర్టు
- పిటిషన్‌పై మళ్లీ విచారించి 3 నెలల్లోపు ఉత్తర్వులివ్వాలని ఆదేశం



2లో



## స్వదేశాన్ని గాలికొదిలి.. భారత్‌పై ద్వేషంతో..!

- ఉగ్రవాదానికి పాక్ ఊపిరి
- సరిహద్దులు దాటించి శిక్షణ

**మే 7, హైదరాబాద్:** తమ పిల్లల చదువుల కోసం బడులు నిర్మించలేదు గానీ కశ్మీర్ కోసం 'ఉగ్రవాద పాఠశాలలు' నడిపారు. తమ దేశప్రజల జీవితాలను బాగుపరిచే ప్రణాళికలు రచించలేదు గానీ కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోడానికి రూ.లక్షల కోట్లు వెచ్చించారు. తమ ప్రజలకు మంచినీరు, కరెంటు, రోడ్లులాంటి కనీస సదుపాయాలు కల్పించలేదు గానీ కశ్మీర్‌లో మిలిటెంట్లపై ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు! ఇదీ... ఆది నుంచీ పాకిస్థాన్ నిర్వాకం! 1947లో విడిపోయిన నాటి నుంచి నేటి దాకా భారతదేశంపై పాకిస్థాన్ ప్రత్యక్ష, పరోక్ష యుద్ధం చేస్తునే ఉంది. ప్రత్యక్ష యుద్ధాల్లో భారత్‌తో ఘోరంగా ఓడిపోయిన పాక్... ఆ తర్వాతి నుంచి దొంగదెబ్బ తీయడానికి నడుం బిగించింది. కశ్మీర్‌లో ఉగ్రవాదానికి ఊపిరిపోస్తూ ప్రజల్ని ఇబ్బందుల పాల్జేస్తోంది. ఆపరేషన్ టొపాక్: సైన్యాధికారి జనరల్ మహమ్మద్ జియా ఉల్ హక్ ఆదేశాలతో పాకిస్థాన్ గూఢచారి సంస్థ (ఐఎస్ఐ) 1988లో ఆపరేషన్ టొపాక్‌ను ఆరంభించింది.

తరువాయి 2లో

## దద్దరిల్లిన కర్రెగుట్టలు..

- ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టుల మృతి
- 18 మృతదేహాల స్వాధీనం
- కొనసాగుతున్న కూంబింగ్

**మే 7, వెంకటాపురం:** భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులతో కర్రెగుట్టలు ఎర్రబారాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు ఠాణా పరిధిలోని ఈ

తరువాయి 2లో





## యుద్ధం వచ్చినా మేం సిద్ధమే..!

- హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్'
- 12 శాఖల ఆధ్వర్యంలో ఐదు చోట్ల మాక్‌డ్రిల్
- స్వచ్ఛందంగా పాల్గొన్న పౌరులు

**మే 7, మెహదీ పట్నం,** కాచిగూడ, వెస్ట్‌మారేడ్‌పల్లి, ఐఎస్ సదన్, నాచారం: ప్రజలంతా తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఒక్కసారిగా సైరన్ మోగింది. అంతే ఇళ్లలో దీపాలు ఆర్పేశారు. భారీ భవనాల్లో ఉన్నవారంతా సెల్లార్లలోకి పరుగులు తీశారు. యువతీ, యువకులంతా కలిసి వృద్ధులను, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ఇదంతా... పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌర సన్నద్ధతపై బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఆపరేషన్ అభ్యాస్'లో భాగంగా జరిగింది. వైమానిక దాడుల అనంతరం ఏర్పడే ప్రతికూల పరిస్థితులు, పౌరుల స్పందన, సురక్షిత ప్రదేశాల గుర్తింపు తదితరాలపై సికింద్రాబాద్, నానల్‌నగర్ (మెహిదీపట్నం), మల్లాపూర్, చంపాపేట, కాచిగూడ రైల్వేస్టేషన్‌లలో నిర్వహించిన సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ విజయవంతమైంది. జీహెచ్ఎంసీ పరిధిలోని కూడళ్లు, అనేక ప్రాంతాల్లో అధికారులు రెండు నిమిషాలపాటు సైరన్ మోగించారు. యుద్ధ సమయంలో పౌరులు పాటించాల్సిన నియమాలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రజలకు వివరించారు. ఎత్తైన భవనాలు లక్ష్యంగా దాడులు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను డమ్మీ బాంబులను ఉపయోగించి సూచించారు. సంఘ విద్రోహ శక్తులు ఎత్తైన భవనాల్లోకి చొరబడి కాల్పులు చేసినప్పుడు... అక్కడ ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తున్న దృశ్యాలను ప్రదర్శించారు. మొత్తం 12 శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ

తరువాయి 2లో

## ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం



- అత్యవసర సేవల ఉద్యోగుల సెలవులు రద్దు
- ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు
- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- నేడు సంఘీభావ ర్యాలీ

2లో

## తొలి వారం తెలంగాణ పరిచయం

- 17 నుంచి అసలైన పోటీలు
- క్రీడా నైపుణ్యాలు, అందం, ప్రతిభ, వ్యక్తిత్వం, సామాజిక నిబద్ధతపై పరీక్షలు
- ఇదీ 'మిస్ వరల్డ్' పోటీల తీరూతెన్నూ..

2లో



## ఉగ్రమూకపై రుద్రతాండవం

- భారత విజయ సిందూరం
- మసూద్ అజార్ కుటుంబం అంతం
- 80 మంది ఉగ్రవాదుల హతం
- 31 మంది అని ప్రకటించిన దాయాది దేశం
- 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం
- స్వయంగా పర్యవేక్షించిన ప్రధాని మోదీ

**మే 7, ఢిల్లీ:** ఉగ్ర మూకలపై భారత్ ఉరిమింది. అర్ధరాత్రి రుద్ర నేత్రం తెరిచింది. మహిళల మంగళ సూత్రాలను తెంపేసిన ముష్కర మూకల పీచమణిచింది. ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పింది. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్న వేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. మన సరిహద్దులకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంత భారీ స్థాయిలో దాడులు చేసినా తన బాధ్యతను భారత్ మరిచిపోలేదు. ఎక్కడా పాక్ సైనిక స్థావరాలపైగానీ, పౌరుల నివాసాలపైగానీ దాడి చేయలేదు. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడలేదు. ప్రపంచానికి ముప్పుగా ఉన్న ఉగ్రవాద మూలాలను పెకలించడానికే ప్రాధాన్యమిచ్చింది. ఈ మొత్తం ఆపరేషన్‌ను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. దాడుల అనంతరం క్యాబినెట్ సమావేశం నిర్వహించిన ఆయన.. భారత సైన్యం జరిపిన విజయవంతమైన దాడులను ప్రశంసించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి పరిస్థితిని వివరించారు. మరోవైపు సంయమనం పాటించాలని భారత్, పాక్‌లకు ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి.

తరువాయి 2లో



# ఉగ్రమూకపై రుద్రతాండవం..

(మొదటిపేజీ తరువాయి)

పగలు త్వరగా చల్లారాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభిప్రాయపడ్డారు. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ పలు దేశాల ప్రతినిధులకు దాడులకు సంబంధించిన సమాచారం ఇచ్చారు. ఇక దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాక్.. భారత్‌లోని పౌరులను లక్ష్యంగా చేసుకుని సరిహద్దుల్లో కాల్పులు జరిపింది. ఈ ఘటనల్లో 13 మంది మరణించారు.

**25 నిమిషాల్లో..**

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని (పీవోకే) జైషే మహమ్మద్, లష్కరే తయ్యిబా ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక భారత సైన్యం విరుచుకుపడింది. 1.05 నుంచి 1.30దాకా 25 నిమిషాలపాటు క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల ద్వారా 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దాడికి సంబంధించిన వివరాలను విదేశాంగశాఖ కార్యదర్శి విక్రం మిస్రీతోపాటు ఆర్మీ సిగ్నల్ కోర్‌కు చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ, వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ బుధవారం ఉదయం మీడియాకు వివరించారు. చరిత్రలో తొలిసారి సైనిక ఆపరేషన్ వివరాలను మహిళా అధికారులు వెల్లడించడం విశేషం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ప్రకటనకు అనుగుణంగానే.. పహల్గాం ఉగ్ర దాడి దోషులు, ఉగ్ర స్థావరాల నిర్వాహకులు, వారికి ఆర్థిక సాయం చేసేవారు, స్పాన్సర్ చేసేవారిని లక్ష్యంగా చేసుకున్నామని మిస్రీ తెలిపారు. ఉగ్ర దాడికి పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలనూ పాక్ చేపట్టకపోవడంవల్లే ఈ దాడులు చేశామని స్పష్టం చేశారు.

దాడులు చేసిన 15 నిమిషాల తర్వాత రక్షణశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. కొంత సేపటి క్రితం.. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని, పాక్, పీవోకేల్లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని వెల్లడించింది.

* పాక్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడుతుందనే ఉద్దేశంతో గగనతల రక్షణ వ్యవస్థను భారత్ క్రియాశీలం చేసింది. దాడి జరిగిన అనంతరం భారత్ మాతా కీ జై అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. న్యాయం జరిగింది.. అంటూ భారత ఆర్మీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది.
* ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి శిక్షణనిచ్చిన శిబిరాలు ధ్వంసమయ్యాయి.
* గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
* ప్రధాని మోదీ మూడు దేశాల విదేశీ పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఆయన క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది.
* పారామిలిటరీ దళాలకు కేంద్రం సెలవులను రద్దు చేసింది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రావాలని ఆదేశించింది.
* శ్రీనగర్, జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, ధర్మశాల, లేహ్ తదితర 25 విమానాశ్రయాలను భారత్ మూసివేసింది. దేశీయంగా 300కు పైగా విమానాలు రద్దయ్యాయి. ఎయిరిండియా, ఇండిగోతోపాటు కొన్ని అంతర్జాతీయ సర్వీసులూ రద్దయ్యాయి.
* కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీకి జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరయ్యారు.

దాడులు జరిగిన తర్వాత పాక్ సైన్యం అధికార ప్రతినిధి అహ్మద్ షరీఫ్ మీడియాతో మాట్లాడారు. కోట్లీ, ముజఫరాబాద్, బహావల్‌పుర్‌లలో భారత్ క్షిపణి దాడులు చేసిందని చెప్పారు. భారత్ తన భూభాగంలో నుంచే 6 ప్రాంతాల్లో దాడులు చేసిందని తెలిపారు. ఈ దాడుల్లో 31 మంది మరణించారని, 57 మంది గాయపడ్డారని వెల్లడించారు. బహావల్‌పుర్‌లోని సుభాన్ భవనంపై జరిగిన దాడిలో 13 మంది మరణించారని, 37 మంది గాయపడ్డారని తెలిపారు. ముజఫరాబాద్‌లో బిలాల్ భవనం లక్ష్యంగా దాడి జరిగిందని వెల్లడించారు. ఇక్కడ ముగ్గురు మరణించారని, ఇద్దరు గాయపడ్డారని వివరించారు. కోట్లీలో అబ్బాస్ భవనంపై జరిగిన దాడిలో ఇద్దరు మరణించారని తెలిపారు. మురీద్కేలోని ఉమాల్కురా భవనంపై జరిగిన దాడిలో ముగ్గురు హతమయ్యారని చెప్పారు. సియాల్‌కోట్‌లో ప్రాణ నష్టం జరగలేదని వెల్లడించారు. సరిహద్దుల్లో భారత్ జరిపిన కాల్పుల్లో ఐదుగురు పౌరులు మరణించారని తెలిపారు. నీలం జెలుం ప్రాజెక్టును భారత్ లక్ష్యంగా చేసుకుందని, ఇది ప్రమాదకర పరిణామమని వ్యాఖ్యానించారు. భారత్ దాడుల సమయంలో పాక్ గగనతలంలో 57 జాతీయ, అంతర్జాతీయ విమానాలు ఉన్నాయని తెలిపారు.

48 గంటలపాటు పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది.

దాడుల నేపథ్యంలో బుధవారం భారత దౌత్యవేత్తను విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించిన పాకిస్థాన్.. తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దాడుల్లో మహిళలు, పిల్లలు మరణించారని తెలిపింది.

భారత్ దాడుల నేపథ్యంలో పాక్ జాతీయ భద్రతా మండలి సమావేశం ప్రధాని షెహబాజ్ అధ్యక్షతన జరిగింది. ఐరాస ఆర్టికల్ 51 ప్రకారం.. దాడులపై స్పందించే అధికారం తమకు ఉందని సమావేశం స్పష్టం చేసింది. భారత్‌పై ప్రతి దాడులు చేసే అధికారాన్ని పూర్తిగా సైన్యానికి కట్టబెట్టింది.

భారత్ దాడుల్లో 31 మంది మరణించారని, 57 మంది గాయపడ్డారని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది.

బహావల్‌పుర్‌లోని జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయంపై జరిగిన క్షిపణి దాడిలో తన కుటుంబ సభ్యులు 10 మందితోపాటు నలుగురు సహాయకులు మరణించారని ఆ సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ ధ్రువీకరించాడు.

పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. 3,559 పాయింట్ల దాకా (3.3%) నష్టపోయింది.

భారత్ దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో బుధవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

# స్వదేశాన్ని గాలికొదిలి..భారత్‌పై ద్వేషంతో..!

కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచి పోషించటం, నిరంతరం కశ్మీర్‌ను రగులుస్తూ ఉంచటం దీని ఉద్దేశం! అప్పటికే అఫ్గానిస్థాన్‌లో అమెరికా సోవియట్ యూనియన్‌తో ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది. అందులో భాగంగా గెరిల్లా, ఉగ్రవాద ఎత్తుగడల్లో అమెరికా గూఢచారి సంస్థ (సీఐఏ) పాకిస్థాన్ ఐఎస్ఐ సాయం తీసుకుంది. రష్యా దళాలపై ఎక్కుపెట్టడం కోసమని అఫ్గాన్‌లోని ముజాహిదీన్‌లకు అమెరికా ఆయుధాలు ఇచ్చింది. వీటిలో దాదాపు 60 శాతాన్ని పాకిస్థాన్ ఐఎస్ఐ కొట్టేసింది. అంతేగాకుండా... 1989లో అఫ్గాన్ నుంచి రష్యా వెనక్కి వెళ్లినప్పుడు వదిలేసిన ఆయుధాలూ అందుబాటులోకి వచ్చాయి. వీటన్నిటినీ కశ్మీర్‌లో ఉగ్రవాదానికి మళ్లించడం పాకిస్థాన్‌కు సులభమైంది. వీటికి తోడు అఫ్గాన్‌లో మత్తుమందు అక్రమ రవాణా ద్వారా, ఇతర దేశాల్లోని ముస్లింల నుంచి వచ్చిన విరాళాలు, సరిహద్దుల్లో స్మగ్లింగ్ ద్వారా వచ్చిన సొమ్మూ... కశ్మీర్‌లో ఉగ్రవాదం వేళ్లూనుకునేలా చేసింది. ఇదే సమయంలో 1987లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన భారీ రిగ్గింగ్, ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వ అవినీతి, అసమర్థతపై ప్రజల్లో అసంతృప్తి... ఆజాదీ నినాదాలు... పాకిస్థాన్‌కు కలిసివచ్చాయి. స్థానిక కశ్మీరీ యువకులను తనవైపు తిప్పుకోవడం ద్వారా ఉగ్రవాదానికి పాదులు వేసింది. సరిహద్దులు దాటించి వారికి తమ సైనికులతో, అఫ్గాన్ ముజాహిద్దీన్‌లతో శిక్షణ ఇప్పించింది. మరోవైపు... జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్), ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్‌లాంటి రాజకీయ సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. కానీ అవి అనుకున్నంత దూసుకుపోకపోవడంతో... అఫ్గానిస్థాన్, పశ్చిమాసియా, ఆఫ్రికాల నుంచీ కిరాయి విదేశీ ఉగ్రమూకలను రంగంలోకి దించింది. లష్కరేలాంటి కరడుకట్టిన టెర్రరిస్టు సంస్థల ఏర్పాటుతో ఉగ్ర ఉన్మాదాన్ని పెంచింది పాకిస్థాన్!

*** ఏటా ఒక్కో ఉగ్రవాదిపై 10లక్షల డాలర్లు...**

'90ల్లో కశ్మీర్‌లో ఉగ్రవాదుల సంఖ్య 2 వేల నుంచి 5 వేల దాకా ఉండేది. అయితే... 2001 తర్వాత సరిహద్దుల్లో కంచె, ఇతర అధునాతన సెన్సర్ వ్యవస్థల ఏర్పాటుతో మిలిటెంట్ల చొరబాటు కష్టమైంది. దీంతో... కశ్మీర్ కాష్టాన్ని రగులుస్తూ ఉంచడానికి సగటున 250300 మంది ఉగ్రవాదులు అందుబాటులో ఉండేలా పాకిస్థాన్ లక్ష్యంగా పెట్టుకుంది. సౌత్ ఏషియన్ టెర్రరిజం పోర్టల్ (ఎస్ఏపీటీ) ప్రకారం... ఏటా ఒక మిలిటెంట్‌పై పాకిస్థాన్ 10 లక్షల డాలర్లు వెచ్చిస్తోంది.

# యుద్ధం వచ్చినా మేం సిద్ధమే..!

(మొదటిపేజీ తరువాయి)

కసరత్తును కమాండ్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

సికింద్రాబాద్... కంటోన్మెంట్ మారేడ్‌పల్లిలోని జీహెచ్ఎంసీ మైదానం పరిసరాల్లో ఉదయం దాడి జరిగితే సురక్షిత ప్రాంతాలను వెతుక్కోవడం, రాత్రి జరిగితే దీపాలు, విద్యుత్ ఉపకరణాలను ఆర్పేయడం, కిటికీలు, తలుపులు మూసేయడం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 200 మందికిపైగా ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. నానల్‌నగర్‌లోని... అవలాన్ అపార్ట్‌మెంట్ వద్ద భద్రతా సిబ్బంది అందుబాటులోలేని సమయంలో పౌరులే ఒకరికొకరు ఎలా సాయం చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు. మల్లాపూర్‌లోని... మైఫ్లవర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో ఉగ్రమూకలు దాక్కోవడం, విచక్షణా రహితంగా బాంబులను విసరడం, ప్రజలంతా భయంతో పరుగులు తీయడం, ఉగ్రమూకలను సైనికులు మట్టుబెట్టడం వంటి సన్నివేశాలను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు.

చంపాపేట ట్విన్ టవర్స్‌లో... సైరన్ మోగగానే అపార్ట్‌మెంట్ వాసులు సెల్లార్‌లోకి వెళ్లిపోయారు. కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతమంతా... బాంబుల మోతలు, క్షతగాత్రుల హాహాకారాలతో మార్మోగింది. రైల్వే రక్షక దళం, పోలీసులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో పౌరులను రక్షించే విధానాన్ని, గాయపడిన వారిని తరలించే తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు.

# తొలి వారం తెలంగాణ పరిచయం

హైదరాబాద్: గ్రామీణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు 'మిస్ వరల్డ్ 2025' పోటీలను అవకాశంగా మలచుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ గ్రామీణ, సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని చాటిచెప్పడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీల ఈవెంట్‌లో రాష్ట్రంలోని గ్రామీణ పర్యాటకాన్ని హైలైట్ చేయనున్నారు. మిస్ వరల్డ్ అసలు పోటీలు ఈ నెల 17 నుంచి మొదలుకానున్నాయి. దాదాపు 110 దేశాల నుంచి వస్తున్న అందగత్తెలు తొలి వారమంతా తెలంగాణలో రెండు బృందాలుగా విడిపోయి పర్యటించనున్నారు. మన చారిత్రక కట్టడాలు, సంస్కృతిని వీరికి పరిచయం చేస్తారు. ఆ తర్వాతే అసలుసిసలు పోటీ మొదలవుతుంది. అందాల పోటీల వేడుకల ప్రారంభానికి ఇంకా రెండు రోజుల సమయమే ఉండటంతో వివిధ దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. మంగళవారం వరకు 28 మంది రాగా.. బుధవారం 40 మందికి పైగా.. కజఖ్‌స్థాన్, సింగపూర్, డెన్మార్క్, కెన్యా, శ్రీలంక, బెల్జియం తదితర దేశాల సుందరీమణులు వచ్చారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలతో వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా స్వాగతం పలికింది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభించనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు పోటీదారులు స్టేడియంలో రిహార్సల్స్ చేస్తారని సమాచారం.

**క్రీడలతో షురూ..**

మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీలు ఈ నెల 17న గచ్చిబౌలిలో ప్రారంభం కానున్నాయి. ఫిట్‌నెస్, ఆరోగ్యం, సానుకూల దృక్పథం, క్రీడానైపుణ్యాల వంటివి పరీక్షిస్తారు. క్రికెట్, ఫుట్‌బాల్, షూటవుట్, షటిల్ రన్, హాకీ షూటవుట్, 400 మీటర్ల రేస్ వంటి అంశాల్లో పోటీలుంటాయి. ఈ నెల 20, 21 తేదీల్లో టీ హబ్ వేదికగా కాంటినెంటల్ ఫైనల్ పోటీలు జరుగుతాయి. ఇందులో విజేతలైనవారు ఆయా ఖండాల తరపున ఫైనల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు.

శిల్పాకళా వేదిక కేంద్రంగా ఈ నెల 22న టాలెంట్ ఫినాలే ఉంటుంది. పోటీదారుల అందం, ప్రతిభ వంటి అంశాలను పరీక్షిస్తారు. ఈ నెల 23న హెడ్ టు హెడ్ ఛాలెంజ్‌లో 'బ్యూటీ విత్ ఏ పర్పస్' అనే అంశంలో పోటీదారులు సామాజికాంశాలపై తమ నిబద్ధతను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించనున్నారు. ట్రైడెంట్ హోటల్‌లో ఈ పోటీలు జరుగుతాయి. ఈ నెల 10న ప్రారంభ వేడుక దగ్గర్నుంచి 31న జరిగే ముగింపు వరకు 28 కార్యక్రమాలు నిర్వహిస్తుండగా... పరిమితంగా మాత్రమే సామాన్యులు పాల్గొనే అవకాశం ఉంది. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభ వేడుక, ఇండోర్ స్టేడియంలో జరిగే క్రీడా పోటీలకు హాజరు కావొచ్చు. 24న హైటెక్స్‌లో జరిగే జ్యువెలరీ ఫ్యాషన్ షోను వీక్షించేందుకు సామాన్యులకు అవకాశం ఉంటుందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం

''హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర కట్టుదిట్టమైన భద్రత చేపట్టాలి. ఐటీ సంస్థల దగ్గర పటిష్ఠ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పాత నేరస్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాలి. హైదరాబాద్ నగరంలో పోలీసుల అప్రమత్తత చాలా ముఖ్యం. అవసరమైతే శాంతి కమిటీలతో మాట్లాడండి'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ''మనమంతా దేశ సైన్యంతో ఉన్నామనే సందేశం ఇవ్వాలి. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులందరూ అందుబాటులో ఉండాలి. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేయండి. మీడియా, సోషల్ మీడియాలో ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు చేపట్టండి'' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దేశ రక్షణలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతంగా, డిఫెన్స్ విభాగాలకు స్థావరంగా ఉన్నందున.. తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అన్ని విభాగాలకు దిశానిర్దేశం చేశారు. మాక్ డ్రిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ''ఎవరూ భయభ్రాంతులకు గురికావద్దు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాలుంటే వెంటనే పోలీసు విభాగానికి ఫిర్యాదు చేయండి. వైద్యం, పౌరసరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవలు అందించే విభాగాలు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబరు ఇవ్వాలి. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా వచ్చి నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోండి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించండి.

**ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ పెట్టండి**

ఫేక్ న్యూస్, వదంతులు ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపండి. వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయండి. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు.. సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి. ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచాలి'' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడి నుంచి బయటకు వచ్చిన సీఎం... బయట ఎండలో ఉన్న పాత్రికేయులను చూసి కాన్వాయ్‌ను ఆపారు. జర్నలిస్టులతో కాసేపు మాట్లాడారు. ''ఆపరేషన్ సిందూర్‌ను చూసి ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. ప్రతి భారతీయుడు ఆర్మీకి బాసటగా నిలవాలి. సీఎంగా నా బాధ్యత నిర్వర్తిస్తున్నా. రాజకీయాలు కాదు.. దేశం ముందు. దేశంలోకి వచ్చి చంపుతుంటే చూస్తూ ఊరుకుంటే ఎలా? అన్ని విభాగాలను అప్రమత్తం చేశాం'' అని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, ఇతర పోలీసు, స్థానిక మిలిటరీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకూ జరగనున్న ఈ ర్యాలీలో సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు, పలువురు నేతలు పాల్గొంటారు.

## దద్దరిల్లిన కర్రెగుట్టలు

(మొదటిపేజీ తరువాయి)

గుట్టల్లో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి, హోంమంత్రి విజయశర్మ ఈ ఎదురుకాల్పుల ఘటనను ధ్రువీకరించారు. డ్రోన్ కెమెరాలు, వైమానిక దళ హెలికాప్టర్లు, ఇతర అత్యాధునిక సాంకేతికతతో మావోయిస్టుల కదలికలను గుర్తించి.. బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు 18 మంది మావోయిస్టుల మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. భీకర ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. దిల్లీ నుంచి సీఆర్పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్, ఛత్తీస్‌గఢ్ నక్సల్స్ ఆపరేషన్ ఏడీజీ వివేకానంద సిన్హా, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆ ప్రాంతంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో విస్తరించిన కర్రెగుట్టల ప్రాంతంలో గత నెల 22న ప్రారంభమైన ఆపరేషన్ 16 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇక్కడ రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందగా.. గత నెల 24న ఎదురుకాల్పుల్లో ముగ్గురు పీఎల్‌జీఏ సభ్యులు మృతి చెందిన సంగతి తెలిసిందే. లొంగిపోవడం మినహా మావోయిస్టులకు మరో మార్గం లేదని ఐజీ సుందర్‌రాజ్ మరోసారి స్పష్టం చేశారు. కర్రెగుట్టల్లోని దోబే, నీలంసాయి, డోలి, తడపలలో తాత్కాలిక బేస్ క్యాంపులను ఏర్పాటు చేసిన భద్రతా బలగాలు.. కీలకమైన మరో కొండ ప్రాంతాన్ని అధీనంలోకి తెచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నాయి. కర్రెగుట్టల్లో ఆపరేషన్‌లో చిత్రీకరించిన వీడియోల్లో తొలిసారి హెవీ మెషీన్ గన్ (హెచ్ఎంజీ)ను గుర్తించినట్లు తెలిసింది.

## ఓఎంసీ కేసులో... ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి చుక్కెదురు

దిల్లీ: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కేసు నుంచి ఆమెకు విముక్తి కల్పిస్తూ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూరు సుమలత నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం 2022లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. శ్రీలక్ష్మి దాఖలుచేసిన డిశ్చార్జి పిటిషన్‌లో హైకోర్టు ఏకపక్షంగా తీర్పును వెలువరించినట్లు సీబీఐ చేసిన వాదనలను పరిగణనలోకి ఈ నిర్ణయం వెలువరించింది. శ్రీలక్ష్మి పిటిషన్‌ను హైకోర్టు మళ్లీ విచారించి, మెరిట్స్ ప్రాతిపదికన నిర్ణయం వెలువరించాలని ఆదేశించింది. ఇందుకోసం మూడు నెలల గడువు విధించింది. ఈ మేరకు జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ రాజేష్‌బిందల్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది.

**సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్..**

ఓఎంసీ అక్రమ మైనింగ్ కేసులో సీబీఐ సమర్పించిన ఛార్జిషీట్‌లో తన పేరు లేకున్నా, ఆ తర్వాత అనుబంధ ఛార్జిషీట్‌లో 6వ నిందితురాలిగా చేర్చడాన్ని సవాల్‌చేస్తూ శ్రీలక్ష్మి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. 2006 మే 17 నుంచి 2009 అక్టోబరు 10 వరకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో తాను అధికార దుర్వినియోగానికి పాల్పడి కుట్రపూరితంగా ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి రెండు మైనింగ్ లీజులు కట్టబెట్టినట్లు సీబీఐ మోపిన అభియోగాలను ఆమె అందులో సవాలు చేశారు. శ్రీలక్ష్మి ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ నిందితులకు అక్రమంగా మైనింగ్ లీజులు ఇవ్వడానికి సహకరించి విశ్వాసఘాతుకానికి పాల్పడటంతోపాటు, ప్రభుత్వాన్ని మోసం చేశారని సీబీఐ చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకొని కోర్టు ఆమె డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరు 17న కొట్టేసింది.

# వైభవంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం

ప్రజాస్ఫూర్తి, కాప్రా: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ వారి విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంప్రదీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో సిపిఎం నిరసన

* ప్రజల మంచినీటి కష్టాలు అధికారులకు కనబడటం లేదా?
* సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు.




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మధుర బస్తీలో కిన్నెరసాని మంచినీళ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రధాన మంచినీటి వనరు అయిన కిన్నెరసాని నీళ్లు కనీసం వారానికి ఒకసారి కూడా రాకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ గారికి సమస్య తీవ్రతను వివరించినప్పటికీ పది రోజుల్లో సమస్య పరిష్కరించేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ప్రజలు తాగడానికి నీళ్లు లేక ఎండాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు.రోడ్డుపై బైఠాయించి మంచి నీళ్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తుండగా మున్సిపల్ అధికారులు స్పందించి ధర్నా కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. కిన్నెరసాని నీళ్లు వచ్చేవరకు ట్యాంకర్లతో ప్రతిరోజు నీళ్లు సప్లై చేస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ నాయకులు నందిపాటి రజిత విజయలక్ష్మి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ రిపేర్ చేపించాలి

**సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కీ బాలరాజు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషిన్ రిపేర్ చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కి ఒక రోగిని వైద్య నిమిత్తం తీసుకెళ్తే డాక్టర్లు చూసి ఎక్స్రేరే తీయాలని చెబుతూ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పనిచేయడం లేదని తెలియజేశారని అన్నారు. పేదలు డబ్బులు వెచ్చించి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని అలాంటి వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పని చేయకపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణమే ఎక్స్రే మిషన్ రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సరైన సౌకర్యాలు కల్పించకపోతే హాస్పిటల్ కి వస్తున్న ప్రజలను

## కెటిఆర్ సేనలో నూతన నియామకాలు

* - ఉత్తర్వులు జారీ చేసిన కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్





ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: కెటిఆర్ సేనలో నూతన నియామకాలు చేపడుతూ రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఉత్తర్వులు జారీ చేశారు. కెటిఆర్ సేన తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా నందగిరి భాస్కర్ గౌడ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులుగా పిట్ల విన్నుబాబులను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తమపై నమ్మకంతో నియమించిన కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్‌కు నందగిరి భాస్కర్ గౌడ్ పిట్ల విన్నుబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి దుర్మార్గాలను, మోసాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగడతామన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసే దాకా 420 హామీలను నెరవేర్చేదాక కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ప్రజల్లో దోషిగా నిలబెడుతామని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, మహిళలకు స్కూటీలు, రైతు రుణ మాఫీ, రైతు బీమా, రైతు పెట్టుబడి సాయం, వడ్లకు బోనస్, దళిత బంధు, ఆసరా పెన్షన్లు తదితర హామీలపైన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రేవంత్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. గడిచిన రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద,ని ప్రజాపాలన కాదు అసమర్థ పాలనని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇలాంటి అసమర్థ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని తెలిపారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రపంచ స్థాయిలోనే అభివృద్ధి చెందుతుందని, తెలంగాణకు కేసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని పేర్కొన్నారు. ప్రజలు, సబ్బండ వర్గాల ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్ళీ కేసీఆర్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటారన్నారు. మండలంలో కేటీఆర్ సేనను బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మళ్లీ మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేదాకా విశ్రయించేది లేదన్నారు.

## రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఆర్యవైశ్యుల ఇలవేల్పు, కులదైవమైన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారి జన్మదినం పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారి చిత్రపటం ముందు పూజలు నిర్వహించారు. గోత్రనామా చానలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఐలయ్యకు పూలమాల విశేషలులతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య దాతృత్వంతో ఆలయానికి వేసిన రంగులను ఆయన పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులతో తనకు చిన్నప్పటినుండి స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయని, తన గెలుపులో మెజారిటీలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణ వర్తక వ్యాపారం ఇతరులతో నడుచుకునే విధానం ఓపిక పలు అంశాలలో ఆర్యవైశ్యుల ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, కల్లెం పాండు, రఘునాథపురం రమేష్, కాజమ్మ జీవిత సర్పంచి బెజూగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య ఉప్పల శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, ఇమ్మడి నర్సింలు, ఉప్పల రమేష్,బెజగం శ్రీనివాసులు, తదితరులున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి సత్కరించారు. శుభకార్యాలలో... రాజాపేట మండలం దూది వెంకటాపురం యూత్ కాంగ్రెస్ గ్రామ నాయకుడు నాగేష్ అన్న కొడుకు పుట్టినరోజు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, కేదారి గౌడ్, వెంకటాపురం ఏసు ,బీంగి రమేష్ , రామ్ రెడ్డి, కల్లెం పాండు, వెంకటాపురం కరుణాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. రాజపేట మాజీ సర్పంచి అంకతి బాలయ్య మనుమరాలు శారీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, తదితరులు ఉన్నారు.

## కుషాయిగూడలో అన్నపూర్ణ ఎస్టేట్ లో ఉప్పలపాటి రఘు సంతాపసభ

* నివాళ్లు అర్పించిన ఎబికె భక్తబృందం, పారిశ్రామికవేత్తలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎబికె భక్త బృందం గురుస్వామి ఉప్పలపాటి రఘు మరణం తీరని లోటు అని అయప్ప భక్త భృందం గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ అన్నారు. ఇటీవల కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిదిలోని భవాని నగర్ కాలనీలోని తన నివాసంలో రఘు అనారోగ్యంతో మృతి చెందాడు. అన్నపూర్ణ ఎస్టేట్లో అయప్ప భక్త బృందం అధ్వర్యంలో ఉప్పలపాటి రఘు సంతాపసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, పారిశ్రామికవేత్తలు ఆయన స్నేహితులు పాల్గొని నివాళ్లు అర్పించారు, ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు గోవిందరెడ్డి, కాప్రా చిన్నతరహ పరిశ్రమల సమఖ్య అద్యక్షుడు యాదయ్య, కార్యదర్శి విద్యాసాగర్, టిడిపి నాయకులు టిజికె మూర్తి, నాగభైరవ సాంబశివరావు, సబ్బినేని వాసు, ఉప్పలపాటి మధు, అయప్ప భక్త బృందం రాంమోహన్ రావు, వాసిరెడ్డి శివప్రసాద్, ఎస్ఆర్ శ్రీనివాస్, బదర్ల సాంబయ్య, కొత్తపల్లి రాంబాబు, శేషు, నరేష్, బోసు, కొండల్ రావు. అశోక్ గౌడ్, బి.శ్రీనివాసులు, పాపరావు అయప్ప భక్తభృందం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం



ప్రజాస్ఫూర్తి, కాప్రా: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ వారి విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంప్రదీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

* బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు

# మన్యం వీరుడు అల్లూరి కి ఘన నివాళి

కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి ) : మన్యం వీరుడు అల్లూరి సీత రామారాజు వర్ధంతి సందర్భంగా సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ చౌరస్తాలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్




బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

# రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వడ్డేబోయిన వెంకటేష్

యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టిపిఎస్ కే హాల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తు వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ



రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందున రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసినటువంటి అర్హత కలిగినటువంటి అందరికీ రాజకీయ జోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాండ్రీలకు, ఇస్త్రీ షాపులకు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం సంబంధించినటువంటి బకాయిలు పెండింగ్లో అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని అట్టి బిల్లులు వృత్తిదారులు చెల్లించాలని కరెంట్ అధికారులు చేస్తున్న వేధింపుల వెంటనే ఆపి పాత బకాయి బిల్లులు ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపెట్టిన మోడరన్ మేకనైజ్ లాండ్రీ పథకం రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలలో సుమారు రూ.200 కోట్లతో నిర్మాణం చేపట్టినటువంటి ఆధునాతన దోబిఘాట్ల పథకం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని వెంటనే ఆ పథకం ద్వారా మంజూరైన పనులు జరిగి వివిధ రూపాల్లో బిల్డింగ్ల నిర్మాణం వరకు జరిగాయని వాటికి వెంటనే నిధులు కేటాయించి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు .ఇటీవల నిజామాబాద్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలో వీడీసీల పేరుతో గ్రామ అభివృద్ధి కమిటీల్లో వృత్తిదారులపై సాగిస్తున్న దౌర్జన్యాలను ,సాంఘిక బహిష్కరణలను ఆపాలని వీడిసిల వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తగిన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం చేయాలని దాడులు ,దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న వడ్డేబోయినా వెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నందున వారు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు

## గ్రామ పంచాయతీ ముందు మహిళల నిరసన

**- ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అన్యాయం జరిగిందని ఆవేదన**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ పంచాయతీ ముందు గ్రామ మహిళలు బుధవారం నిరసనకు దిగారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తమకు అన్యాయం జరిగిందంటూ వారు ఆవేదన వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు అయ్యే విధంగా జాబితా ఎంపిక చేసుకున్నారని ఆరోపించారు. రోడ్డు విస్తరణలో తమ ఇండ్లు సగం వరకు కొల్పోయామని, అంతేగాకుండా సిసి రోడ్డు నిర్మాణం వల్ల తమ ఇండ్లు రోడ్డు కంటే కిందకు అయ్యాయని, వర్షాకాలం వస్తే నీరు ఇండ్లలోకి వచ్చే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని ఇండ్లు శిథిలావస్థలో ఉండగా, బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగించాల్సి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపట్టి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంకరమ్మ, లస్మవ్వ, హంస, శోభమ్మ, ఎల్లవ్వ, సుజాత, బాబాయి, నరేష్, దేవయ్య, రామచంద్రం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పటంలో పాకిస్తాన్‌ను లేకుండా చేయాలి

**- బిజెపి ముస్తాబాద్ మండల నాయకులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌ను ప్రపంచ పటంలో లేకుండా చేయాలని బిజెపి ముస్తాబాద్ మండల నాయకులు కోరారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత సుందర కాశ్మీరాన్ని సింధూర కాశ్మీరంగా మార్చి భరతమాత నుదిటన కుంకుమ దిద్దిన ఆపరేషన్ సిందూర్‌కు యావత్ భారత్ మద్దతు తెలుపుతుందని అన్నారు. అలాగే దేశ యుద్ధం కోసం రైళ్లలో తరలి వెళ్తున్న సైనికులకు సీట్లను ఇస్తు వారికి మనం ఉన్నామని ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం దేశ పౌరులుగా బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి, బీజేపీ పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, కిసాన్ మోర్చా వరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు ఎదునూరి గోపి, చిట్నేనీ శ్రీనివాస రావు, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు రాయం రాజు, కరెడ్ల రమేష్ రెడ్డి, మీసా శంకర్, గూడ బాల్ రెడ్డి, మహేష్, కార్తీక్ రెడ్డి, నర్ర ప్రశాంత్ రెడ్డి, పిట్ల రాజు, మద్దికుంటా రమేష్, ఒరగంటి సత్యం, కదిరే తిరుపతి, ఎబివిపి రాజేష్ తదితరులున్నారు.

### ఆన్లైన్ బెట్టింగుల పేరుతో

# అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

*** సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు**

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు,గేములు,పేకాట,స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్,రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు.మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు,గేములకు బానిసలుగా మారారని తెలిపారు.యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు,పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

*** లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి**

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో,జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు.కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ,నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## అపురూప కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అపురూప కమ్యూనిటీ హాల్ ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలు, పండుగలు, సాంస్కృతిక కార్యకలాపాలకు "అపురూప కమ్యూనిటీ హాల్" చక్కటి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, దుర్గారావు, పి ఎస్ ఎన్ రాజు, వల్లభనేని రమణ, పందిరి యాదగిరి, అపురూప కాలనీ



వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిప్పారెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారావు, సెక్రటరీ వివి రమణ, జాయింట్ సెక్రటరీ కిష్టారెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు సురేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సీతారామ, హనుమంతరావు, అంజయ్య, ఎస్.కె.షఫీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులను ప్రోత్సహించాలి

*** మల్లాపురం మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య**

యాదగిరిగుట్ట , ప్రజా స్ఫూర్తి: డప్పు కళాకారులను ప్రోత్సహించాలని యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లాపురం మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. బుధవారం మల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అని గ్రామంలో డప్పు కళాకారుల బదులు డీజే సౌండ్ రావడంతో డప్పు కళాకారుల కు ఉపాధి కోల్పోవడం జరుగుతుంది వారిని ప్రోత్సహించాలని అన్నారు



ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఒగ్గు బిక్షపతి, కారింగుల కిష్టయ్య , చల్లూరి స్వామి, కర్రె చంద్రశేఖర్, కృష్ణారెడ్డి ,మోటె రమేష్, పుచ్చుల నరసింహులు, చల్లూరి, రామస్వామి, మోటేశేఖర్ ,కర్రె మధు, గోపి వంశీ, డప్పు కళాకారులు గోపి రాజేష్, నాగారం భానుచందర్, గోపి మల్లేష్, గోపి పరశు,గోపి సాలయ్య, గోపి నర్సింహులు, దాసరి శ్రీకాంత్, పొట్ట నితిన్, పల్లెపాటి శేఖర్, గోపి పరశురాములు, చల్లూరి శేఖర్, ప్రశాంత్, గోపి అనిల్, కుమార్, యాదగిరి,కిష్టయ్య, బర్ల రమేష్, శివ, స్వామి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, ( ప్రజాస్ఫూర్తి ) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని సాయిబాబా దేవాలయం 26వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే



కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సద్గురు సాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రద్ధ, సబూరి ద్వారా ఓపిక, నమ్మకంతో ఉండండి, సమయానుగుణంగా అన్నీ సిద్ధిస్తాయనని చాటిన దైవం "సద్గురు సాయినాధుడు" అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి నాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ

## వైభవోపేతంగా వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ రోడ్‌లో గల శివాలయంలో వైభవపోతంగా జరిగాయి. ఆర్యవైశ్య పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టారు. వాసవి మాత జయంతి సందర్భంగా వాసవి మాత ఉత్సవ విగ్రహానికి అష్ట అభిషేకాలు, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణతోపాటు కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్తాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య మహిళా సోదరీమణులు వాసవి మాతకు ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు కూర సంతోష్, సభ్యులు గందె రమేష్, చంద విజయ్ కుమార్, ఉప్పల చంద్రం, కూర నగేష్, పప్పుల శ్రీధర్, నార్ల కృష్ణమూర్తి, బందారి సత్తన్న,కూర బిక్షపతి , అంజన్న, రమేష్, గందె చంద్రం, నార్ల శ్రీనివాస్, మొరం శెట్టి బాలరాజు, అన్నమయ్య శ్రీను, పప్పుల శ్రీకాంత్, కొండాపూర్ శీను, కాలా భైరవ రాజు, పప్పుల శ్రీనివాస్, పడమటింటి శంకరయ్య,సోమరాజు, గ్రామాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లోటస్ టెంపుల్ లో బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్టలోని మహిమాన్విత లోటస్ టెంపుల్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలకగా అమ్మవారికి ఐలయ్య ప్రత్యేక పూజలు చేయగా గోత్రనామార్చనలతో అర్చక స్వాములు ఆశీర్వదించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పూజలు చేయడం తనకు అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరికొండ వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్, అయ్యప్ప మాలధారణ గురు స్వామి పెండెం శ్రీనివాసులు, ఆలయ ప్రధాన కార్యదర్శి బెజుగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చండీశ్వర్, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్యగౌడ్, ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ జరుపుతున్న ఇద్దరు నిర్వాహకులు అరెస్టు

జగద్గిరిగుట్ట,( ప్రజాస్ఫూర్తి ): ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుపుతున్న ఇద్దరు నిర్వాహకులను జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. జగద్గిరిగుట్ట సిఐ నరసింహ తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరుకు చెందిన నరసింహారాజు (45) ఆక్వా ఫీల్డ్ లో పనిచేస్తాడు. అతని స్నేహితుడు నాగేశ్వరరావు (40) హీరో హోండా షోరూం లో పనిచేస్తాడు. మహదేవపురంలో రూమ్ తీసుకునీ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుపుతున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు బుధవారం అతని ఇంటిపై దాడి చేశారు. అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి కంప్యూటర్లు ,ల్యాప్ టాప్లు, ఫోన్లు స్వాధీనం చేసుకుని రూ 3.6 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. నాగేశ్వరరావు 2019లో బెట్టింగు కేసులో విజయవాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఇతను పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేసే మానివేశాడు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించారు.

# ఘనంగా సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, ( ప్రజాస్ఫూర్తి ) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని సాయిబాబా దేవాలయం 26వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సద్గురు సాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రద్ధ, సబూరి ద్వారా ఓపిక, నమ్మకంతో ఉండండి, సమయానుగుణంగా అన్నీ సిద్ధిస్తాయనని చాటిన దైవం "సద్గురు సాయినాధుడు" అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి నాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్



కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ వార్త సంతోషాన్నిచ్చింది : మధుసూదన్ భార్య

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న సంగతి తెలిసిందే. అనేక పరిణామాల అనంతరం భారత ఆర్మీ మంగళవారం అర్ధరాత్రి "ఆపరేషన్ సిందూర్" పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి.. 80 మంది ముష్కరులను అంతమొందించింది. అయితే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ వార్త విని ఆనందిస్తున్నారు. భారత ఆర్మీ మంచి పని చేసినందని వారు కొనియాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలోని నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ కుటుంబం స్పందించింది. పహల్గాం ఉగ్రదాడిలో



తన భర్తను కోల్పోయానని.. ఆపరేషన్ సిందూర్ జరిగిందనే వార్త విని సంతోషం వేసిందని ఆయన భార్య కామాక్షి తెలిపారు. ఈ క్రమంలో ప్రధాని మోడీకి, ఇండియన్ ఆర్మీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆమె కన్నీళ్ళు పెట్టుకున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని.. తనలాగా ఎవరూ తండ్రిని కోల్పోకూడదని మధుసూదన్ కుమారుడు ముకుంద్ రోధించాడు.



## సైరన్ వినిపించగానే ఇలా చేయండి.. వీడియో పోస్ట్ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్

ఈరోజు మాక్ డ్రిల్ డే. సైరన్ వినిపించిన వెంటనే అప్రమత్తంగా ఉండండి అంటూ కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ట్విట్టర్ లో ప్రజలనుద్దేశించి ఓ పోస్టు చేశారు. ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సంసిద్ధత ప్రాణాలను కాపాడే శక్తిగా మారుతుంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మే 7న అన్ని రాష్ట్రాల్లో పౌర రక్షణలో సంసిద్ధతను పరిశీలించేందుకు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఈ మాక్‌డ్రిల్‌ను హైదరాబాద్‌తో పాటు ఏపీలోని విశాఖలోఈ సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ ఒక వీడియోను విడుదల చేశారు. మాక్‌డ్రిల్ సమయంలో ప్రజలు ఎలా స్పందంచాలనే వివరాలు ఈ వీడియోలో ఉన్నాయి.

## ఆపరేషన్ సిందూర్.. కృష్ణా జిల్లాలోని సముద్ర తీరంలో హై అలర్ట్!

కృష్ణా జిల్లాలోని సముద్ర తీరంలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశంలోకి ఉగ్రవాదులు చొరబడే అవకాశం ఉండటంతో కేంద్రం అలర్ట్ అవుతోంది. ఇప్పటికే రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇందులోభాగంగా బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ కూడా నిర్వహించింది. ఈ హెచ్చరిక నేపథ్యంలో ఆంధ్ర తీరంలో అధికారులు హై అలర్ట్ జారీ చేశారు. కృష్ణా జిల్లాలో 110 కిలో మీటర్ల సముద్రతీరం ఉండటంతో సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు జిల్లాలోకి రాకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా పరిధిలో 3 మెరైన్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. కోడూరు మండలం పాలకాయతిప్ప, మచిలీపట్నం మండటం గిలకలదిండి, కృత్తివెన్ను మండలం ఒర్లగొందితిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 150




మంది సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రతి సముద్ర తీర గ్రామంలో మెరైన్ పోలీసులతో పాటు రెండు డ్రోన్ కెమెరాలతో పహారా నిర్వహిస్తున్నారు. ఈ మెరైన్ పోలీసులు తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మచిలీపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మెరైన్ బోట్లను కూడా సిద్ధం చేసి ఉంచాలని, పోలీసులు ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

* సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు
* జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు,గేములు,పేకాట,స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్,రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు,గేములకు బానిసలుగా మారారని తెలిపారు.యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు,పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో




కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు.ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

* లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో,జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ,నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## టీడీపీ రాజకీయ శిక్షణ తరగతులు: తొలిరోజు తెనాలి నేతలకు పాఠాలు

* టీడీపీ నేతలకు రాజకీయ శిక్షణ ప్రారంభం
* టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండు రోజుల పాటు శిక్షణ
* చంద్రబాబు ఆదేశాలతో పైలట్ ప్రాజెక్ట్
* పార్టీ సిద్ధాంతాలు, విజన్ 2047పై అవగాహన

తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సమగ్ర రాజకీయ అవగాహన కల్పించే లక్ష్యంతో ఆ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. ఈ శిక్షణలో తొలిరోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శాసనమండలి సభ్యుడు, పార్టీ హెచ్ఆర్‌డీ ఇన్‌ఛార్జి వేపాడ చిరంజీవి రావు పర్యవేక్షణలో జరిగిన ఈ తొలిరోజు శిక్షణలో, తెనాలి నియోజకవర్గానికి చెందిన 48 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆశయాలు, మౌలిక సిద్ధాంతాలు, పార్టీ సుదీర్ఘ ప్రస్థానం, భవిష్యత్ లక్ష్యమైన 'విజన్ 2047' ఆవశ్యకత వంటి కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు దిశానిర్దేశం చేశారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. రాష్ట్రంలోని ఐదు జోన్ల నుంచి ఒక్కో నియోజకవర్గాన్ని ఎంపిక చేసి, దశలవారీగా ఈ శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు రోజుల శిక్షణ ద్వారా పార్టీ కేడర్‌లో నూతనోత్సాహం నింపడంతో పాటు, సమకాలీన రాజకీయ పరిణామాలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్1 మూల్యాంకనం కుంభకోణం కేసు.. ధాత్రి మధుకు రిమాండ్

విజయవాడ: వైకాపా హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ (ధాత్రి మధు)కు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే



చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లుగా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది.

# మిస్ వరల్డ్ .. ఎప్పుడు ఎక్కడ..



**ప్రపంచ సుందరి కిరీటం... ఎందరో అందాల రాణుల కల. ఈ టైటిల్ కోసం ఎన్నో దేశాలు పోటీపడుతుంటాయి. అయితే, వీటిని మొదట ప్రారంభించింది ఎవరో తెలుసా? లండన్‌కు చెందిన ఎరిక్ డాగ్లస్ మోర్లే... టెలివిజన్ హోస్ట్ అయిన ఈయన, 1951లో 'ఫెస్టివల్ ఆఫ్ బ్రిటన్' వేడుకల్లో భాగంగా స్విమ్‌సూట్ కాంటెస్ట్‌ను ఏర్పాటుచేశారట. అది మీడియాలో 'మిస్ వరల్డ్' పేరుతో బాగా పాపులర్ అయ్యింది. దాంతో ఆ పేరుని రిజిస్టర్ చేయించి... అన్ని పోటీలనూ ఈ పేరుతోనే నిర్వహించడం మొదలుపెట్టారు. ప్రారంభంలో అనేక వివాదాలు చుట్టుముట్టినా వాటన్నింటినీ దాటుకుని ఇప్పటికీ కొనసాగుతున్నాయీ పోటీలు. అలా అత్యధిక కాలంగా కొనసాగుతోన్న అతిపెద్ద ఇంటర్నేషనల్ బ్యూటీ పాజెంట్‌గా 'మిస్ వరల్డ్' నిలిచింది. ఈ పోటీల గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు...**



మిస్ వరల్డ్ అవ్వాలనే ఆశయంతో... జాతీయ స్థాయిలోనే ఏటా పదిలక్షలకు పైగా అమ్మాయిలు పోటీలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అంతేకాదు, ప్రపంచవ్యాప్తంగా ఏటా 160కంటే ఎక్కువ దేశాలే ఈ పోటీల్లో పాల్గొంటున్నాయట.

- * మిస్ వరల్డ్ కార్యక్రమాన్ని మొదటిసారి 1959లో బీబీసీలో ప్రసారం చేశారు. 1960, 70ల్లో బ్రిటిష్ టెలివిజన్‌లో అత్యధిక మంది వీక్షించిన కార్యక్రమం కూడా ఇదే.
- * 'బ్యూటీ విత్ ఏ పర్పస్' కార్యక్రమాన్ని జూలియా మోర్లే 1972లో ప్రారంభించింది. ఈ నినాదంతో వేల కోట్ల రూపాయల నిధులు సేకరించారు. వీటిని పిల్లలు, మహిళల చదువు, ఆరోగ్యం, మహిళా సాధికారత... వంటి అనేక రకాల కార్యక్రమాల కోసం వినియోగిస్తారు.
- * ఇప్పటివరకూ అత్యధిక కాలం మిస్ వరల్డ్‌గా కొనసాగింది జమైకాకు చెందిన టోనీఆన్ సింగ్. 2019లో టైటిల్ గెలుచుకున్న ఈ అందాలరాణి 2021 వరకూ కొనసాగింది. కొవిడ్ 19 కారణంగా 2020 మిస్ వరల్డ్ రద్దు కావడంతో ఈ అవకాశం దక్కిందామెకు. అలానే మిస్ వరల్డ్ టైటిల్‌లో అతి కొద్ది కాలం కొనసాగింది వెస్ట్ జర్మనీకి చెందిన గబ్రీల్లా బ్రమ్. 18ఏళ్ల ఈమె మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న 18గంటలకే రిజైన్ చేసిందట. 1980నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో అందంతోపాటు వ్యక్తిత్వం, తెలివితేటలను కూడా పరిగణనలోకి తీసుకోవడం మొదలుపెట్టారు.
- * భారత్ ఇప్పటివరకూ ఆరు మిస్ వరల్డ్ టైటిళ్లను గెలుచుకుంది. రీతా ఫారియా పావెల్, ఐశ్వర్యరాయ్, డయానా హేడెన్, యుక్తాముఖి, ప్రియాంకచోప్రా, మానుషీ చిల్లర్.. ఈ ప్రతిష్ఠాత్మక విజయాన్ని దేశానికి అందించారు.
- * మనదేశం తరఫున రెండో మిస్ వరల్డ్ ఐశ్వర్యారాయ్. 1994లో ఈమె కిరీటాన్ని గెలిచింది. అదే ఏడాది, సుస్మితాసేన్ మిస్ యూనివర్స్‌గానూ నిలిచింది.
- * 2000సంవత్సరంలో లారా దత్తా... మిస్ యూనివర్స్, ప్రియాంక చోప్రా... మిస్ వరల్డ్, దియా మిర్జా...మిస్ ఆసియా పసిఫిక్‌గా గెలవడంతో ఒకే ఏడాది మూడు ఇంటర్నేషనల్ బ్యూటీ పాజెంట్ టైటిళ్లు సాధించిన దేశంగా భారత్ నిలిచింది.
- * ఒకే పోటీలో మిస్ వరల్డ్‌తోపాటు మరో మూడు సబ్ టైటిళ్లు కూడా గెలుచుకున్న ఏకైక మహిళ... డయానా హేడెన్. మిస్ వరల్డ్ ఆసియా, ఓషియానియా, మిస్ ఫొటోజెనిక్ అండ్ స్పెక్టాక్యులర్ స్విమ్‌వేర్ టైటిళ్లు సాధించిందీమె.
- * ఇప్పటివరకూ అత్యధిక మిస్ వరల్డ్ టైటిళ్లు గెలుచుకున్న దేశాలు భారత్, వెనెజులా. ఈ రెండూ ఆరుసార్లు చొప్పున కిరీటాన్ని దక్కించుకున్నాయి.





# మెరుపు దాడుల్లో ఈ ఇద్దరూ..!

**పెళ్లైన భారతీయ మహిళలు కుంకుమను ఎంతో పవిత్రంగా భావిస్తారు. తమ ఐదో తనానికి చిహ్నంగా దీన్ని పాపిట్లో ధరిస్తారు. అయితే ఎంతోమంది మహిళలకు తమ ఐదో తనాన్ని దూరం చేసింది ఇటీవలే జరిగిన పహల్గాం ఉగ్రదాడి. దీనికి ప్రతీకారంగా, బాధితులకు న్యాయం చేకూర్చడమే ముఖ్యోద్దేశంగా భారత ప్రభుత్వం జరిపిన ప్రతిదాడే 'ఆపరేషన్ సిందూర్'. తాజాగా త్రివిధ దళాలు ఉమ్మడిగా, చాకచక్యంగా నిర్వహించిన ఈ సర్జికల్ స్ట్రైక్ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా అధికారులు తమ బృందాలు జరిపిన దాడుల్ని కళ్లకు కట్టారు. తద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. ఇంతకీ ఎవరీ ఇద్దరు డేరింగ్ ఆఫీసర్స్? తెలుసుకుందాం రండి..**

దాడికి ప్రతిదాడి, అన్యాయం జరిగిన వారికి న్యాయం చేకూర్చడమే ముఖ్యోద్దేశంగా భారత ప్రభుత్వం తాజాగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. ఇటీవలే పాకిస్థాన్ ఉగ్రవాదులు పహల్గాంలోని బైసరన్ లోయను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడ్డారు. అందులో పదుల సంఖ్యలో మహిళలు తమ భర్తలను కోల్పోయారు.. చిన్న వయసులోనే వితంతువులుగా మారారు. వారిలో కొందరు కొత్తగా పెళ్లైన వారూ ఉన్నారు. ఇలా మహిళలకు తామెంతో పవిత్రంగా భావించే సిందూరాన్ని దూరం చేసిందీ ఉగ్రదాడి. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతీకార దాడికి ప్రధాని మోదీ 'ఆపరేషన్ సిందూర్' అని పేరు పెట్టారట!

### అందుకే ఈ ప్రతిదాడి!

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాల్నే లక్ష్యంగా చేసుకొని మన త్రివిధ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో సుమారు 80 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఇండియన్ ఆర్మీ, నేవీకి చెందిన ఇద్దరు మహిళా అధికారులు దాడికి సంబంధించిన పలు కీలక విషయాల్ని తాజా మీడియా సమావేశంలో వెల్లడించారు. వారే భారత ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషీ, నేవీ వింగ్ కమాండర్ హెలికాప్టర్ పైలట్ వ్యోమికా సింగ్.

'పహల్గాం బాధితులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. అర్ధరాత్రి సుమారు 25 నిమిషాల పాటు 24 మిసైల్స్ పాక్ ఉగ్రస్థావరాల పైకి దూసుకెళ్లాయి. వాటిని పూర్తిగా ధ్వంసం చేశాయి.. తద్వారా మా ప్రయత్నం విజయవంతమైంది..' అంటూ దాడికి సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించారీ ఇద్దరు ఆఫీసర్స్. ఇలా ఈ మీడియా సమావేశానికి నాయకత్వం వహించిన ఈ మహిళా ద్వయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. తమ మాటతీరుతోనే కాదు.. త్రివిధ దళాల్లో తమ ప్రతిభాపాటవాలతోనూ మహిళా శక్తిని చాటుతున్నారు సోఫియా, వ్యోమిక.

### శాంతి దూత.. సోఫియా!

'యుద్ధం వినాశనానికి సంకేతం' అన్న సందేశాన్నిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా శాంతి భద్రతల్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తున్నారు కల్నల్ సోఫియా ఖురేషీ. ప్రస్తుతం భారత సైన్యానికి చెందిన 'Corps of Signals' దళంలో ఆఫీసర్‌గా ఉన్న ఆమె.. అందులోని 'మిలిటరీ కమ్యూనికేషన్స్ సమాచార వ్యవస్థ'కు సంబంధించిన కార్యకలాపాల్ని పర్యవేక్షిస్తున్నారు. 2016లో తన 35 ఏళ్ల వయసులో పుణేలో భారత ఆర్మీ నిర్వహించిన 'Exercise Force 18' అనే కార్యక్రమంలో 40 మంది సైనికులున్న భారత బృందానికి నాయకత్వం వహించారు సోఫియా. ఇందులో 18 దేశాల ఆర్మీ సైన్యాలు పాల్గొనగా.. ఒక్క మన బృందాన్ని మినహాయించి మిగతా అన్ని బృందాలకు పురుషులే నాయకత్వం వహించారు. ఇలా ఈ మిలిటరీ కార్యక్రమంలో ఏకైక మహిళా నాయకురాలిగా బాధ్యతలు నిర్వర్తించి చరిత్ర సృష్టించారు సోఫియా. శాంతి పరిరక్షణ, మందుపాతరల తొలగింపు.. వంటి అంశాలపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఇదే కాదు.. 2006లో కాంగోలో నిర్వహించిన 'ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ మిషన్'లోనూ భాగమైన ఆమె.. దాదాపు ఆరేళ్ల పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతిభద్రతల్ని కాపాడే కార్యకలాపాల్లో పాలుపంచుకున్నారు. ఇలా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ ఆర్మీ కెరీర్‌లో దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకే అవిరళ కృషి చేశారీ ఆర్మీ ఆఫీసర్. గుజరాత్‌కు చెందిన ఈ లేడీ ఆఫీసర్.. భారత సైన్యంలో పనిచేసిన తన తాతయ్యను చూసి రక్షణ




రంగంలోకి రావాలనుకున్నారు. సోఫియా భర్త కూడా ఆర్మీ అధికారే! బయోకెమిస్ట్రీలో మాస్టర్స్ చేసిన ఆమె.. చదువు పూర్తి కాగానే సైన్యంలోకి అడుగుపెట్టారు.

భారత రక్షణ రంగంలోకి అడుగుపెట్టాలని, తద్వారా దేశానికి సేవ చేయాలని చిన్నతనం నుంచే కలలు కంటారు కొందరమ్మాయిలు. వ్యోమికా సింగ్ ఇదే కోవకు చెందుతుంది. ప్రస్తుతం భారత వాయుసేనలో వింగ్ కమాండర్‌గా, హెలికాప్టర్ పైలట్‌గా సేవలందిస్తోన్న ఆమె.. పాఠశాల దశ నుంచే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లోకి రావాలని కలలు కంది. ఈ మక్కువతోనే తొలుత ఎన్‌సీసీలో చేరిన ఆమె.. ఇంజినీరింగ్ పూర్తిచేశాక ఇటువైపుగా అడుగులు వేసింది. తన కుటుంబం నుంచి త్రివిధ దళాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమే! 2019, డిసెంబర్ 18న IAFలో హెలికాప్టర్ పైలట్‌గా శాశ్వత కమిషన్ హోదా అందుకుందామె. ఇప్పటివరకు సుమారు 2,500 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్న వ్యోమిక.. చేతక్, చీతా.. వంటి యుద్ధవిమానాల్ని నడపడంలోనూ దిట్ట. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో నిర్వహించిన పలు ఆపరేషన్లలోనూ భాగమైంది వ్యోమిక. 2020లో అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఆమె.. మంచులో చిక్కుకుపోయిన వందలాది మంది స్థానికుల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చి తన ధైర్య సాహసాల్ని ప్రదర్శించింది. ఆ మరుసటి ఏడాది హిమాచల్ ప్రదేశ్‌లోని మణిరంగ్ పర్వత (21,650 అడుగులు) యాత్ర చేసిన పూర్తి స్థాయి త్రివిధ దళాల మహిళా బృందంలోనూ పాల్గొంది వ్యోమిక. ఇక ఇప్పుడు 'ఆపరేషన్ సిందూర్' విశేషాల్ని పంచుకొని మరోసారి అందరి దృష్టిని ఆకర్షించిందీ డేరింగ్ ఆఫీసర్.

# ఈడెన్‌లో బ్రెవిస్ బౌండరీల తుఫాన్

**ధనాధన్ సిక్సర్‌తో ధోనీ ఫినిషింగ్**
**కేకేఆర్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరి**
**కోల్‌కతాపై చెన్నై సూపర్ కింగ్స్ రివేంజ్**
**ఈడెన్ గార్డెన్స్‌లో సీఎస్కే విక్టరీ**
**తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్ ఓటమి**



**కోల్‌కతా:** ఈడెన్ గార్డెన్స్‌లో డివాల్డ్ బ్రెవిస్ బౌండరీ సునామీ సృష్టించాడు. చేయి దాటిపోయింది అనుకున్న మ్యాచ్‌లో వరుస బౌండరీలు బాది చెన్నై సూపర్ కింగ్స్‌లో ఆశలు పుట్టించాడు. కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి సీఎస్కే విజయంలో కీలకంగా మారాడు. లాస్ట్ ఓవర్‌లో ధోనీ తనదైన స్టయిల్‌లో సిక్సర్ బాది సీఎస్కే విజయాన్ని డిక్లేర్డ్ చేశాడు. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓటమిపాలయింది. ఈ ఓటమితో కేకేఆర్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి.

ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ 179 పరుగులు చేయగా.. 180 పరుగుల ఈజీ టార్గెట్ ఛేజింగ్‌తో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు దేవాన్ కాన్వే, ఆయుష్ మాత్రే డకౌట్లు అయ్యారు. ఇద్దరూ చెరి రెండు బంతులు ఆడి అవుటయ్యారు. డెబ్యూ ఆటగాడు ఉర్విల్ పటేల్ వరుస బౌండరీలతో విరుచుకుపడి కాసేపు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 11 బంతుల్లోనే 31 పరుగులు బాదాడు. అయితే నితీష్ రాణా వేసిన అద్భుత బంతికి థర్డ్ మ్యాన్ వద్ద దొరికిపోయాడు. ట్రంప్ కార్డ్‌గా వచ్చిన అశ్విన్ 7 బంతుల్లో 8, రవీంద్ర జడేజా10 బంతుల్లో 19 పరుగులు చేశాడు. పవర్ ప్లే ముగిసే సమయానికి సీఎస్కే 62 పరుగలకు ఐదు వికెట్లు కోల్పోయింది.



### డివాల్డ్ బ్రెవిస్ మెరుపు ఇన్నింగ్స్

60 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టును డివాల్డ్ బ్రెవిస్ ఆదుకున్నాడు. తనదైన షాట్లతో సీఎస్కే స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాది కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 25 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 52 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో బౌండరీ వద్ద దొరికిపోయాడు.

### దుబే నిలకడగా ఆడి..

బ్రెవిస్ అవుటైన తర్వాత శివమ్ దుబే నిలకడగా ఆడి మ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్లాడు. కెప్టెన్ ఎంఎస్ ధోనీతో కలిసి మ్యాచ్‌ని గెలిపించాడు. బ్రెవిస్ అవుటైన తర్వాత మరో వికెట్ పడకుండా దుబే జాగ్రత్త పడ్డాడు. నిదానంగా ఆడుతూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీ బాదాడు. 40 బంతులు ఆడిన దుబే రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 45 పరుగులు చేసి అవుటయ్యాడు. కెప్టెన్ ఎంఎస్ ధోనీ 18 బంతుల్లో 17 పరుగులు చేయగా, అన్షుల్ కాంబోజ్ 1 బంతిలో నాలుగు పరుగులతో విన్నింగ్ షాట్ బాదాడు. 19.4 ఓవర్లలో సీఎస్కే 183 పరుగులతో విజయాన్ని సాధించింది.

కేకేఆర్ జట్టులో వైభవ్ అరోరా మూడు ఓవర్లు వేసి భారీగా 48 పరుగులు సమర్పించుకుని మూడు వికెట్లు తీసుకున్నాడు. హర్షిత్ రాణా నాలుగు ఓవర్లలో రెండు వికెట్లు తీసుకుని 43 పరుగులు ఇవ్వగా.. వరుణ్ చక్రవర్తి నాలుగు ఓవర్లలో కేవలం 18 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. సునీల్ నరైన్ నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చాడు. మొయిన్ అలీ రెండు ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. ఆండ్రీ రసెల్ 2.4 ఓవర్లలో 22 పరుగులు సమర్పించకున్నాడు.



# ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే జడేజా



**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు.

ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో బుధవారం తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్‌రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్.. ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్-20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షద్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

# దేశ ప్రజలే భారతమాతకు రక్షణ కవచం

**భారత బలగాలపై క్రికెటర్ సచిన్ ప్రశంసలు**

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ బలగాలు బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్ నిర్వహించాయి. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని మొత్తం 9 ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు దాడులు చేసి పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. బలగాలు విజయవంతగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌పై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు.

ఈ మేరకు సచిన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఐకమత్యంలో భయం ఉండదని, బలానికి ఎల్లలు లేవని, దేశ ప్రజలే భారత మాతకు రక్షణ కవచమని సచిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి తావు లేదని, మనమంతా ఒక జట్టని అన్నారు. కాగా సచిన్ టెండూల్కర్ సందర్భం వచ్చిన ప్రతిసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 2008 నవంబర్ 26న జరిగిన ఉగ్రదాడిపై కూడా సచిన్ స్పందించారు.



అప్పుడు ఆయన ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చారు. 'నా అభిప్రాయంలో ఇది దేశంపై జరిగిన దాడి. ఇది ప్రతి భారతీయుడి హృదయాన్ని దెబ్బతీసింది. ఇది కేవలం ముంబై ప్రజలపై దాడి కాదు.' అని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో సచిన్ ఇంగ్లండ్‌పై సెంచరీ చేశారు. ఆ సెంచరీని ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

# ధర్మశాల ఎయిర్‌పోర్టు మూసివేత

**ముంబయి, ఢిల్లీ జట్ల ప్రభావం..!**



**ధర్మశాల:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు ఎయిర్‌పోర్ట్‌లను మూసివేసింది. విమానాశ్రయాలను అత్యవ సరంగా మూసివేశారు. పెద్ద ఎత్తున విమానాలు రద్దయ్యాయి. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయా ఎయిర్‌పోర్టులను తెరువొద్దని కేంద్రం ఆదేశించింది. ఈ నిర్ణయం ఐపీఎల్‌పై ప్రభావం పడే అవకాశాలున్నాయి. ధర్మశాల పంజాబ్ కింగ్స్‌కు హోంగ్రౌండ్ కాగా.. ప్రస్తుతం ధర్మశాలలో రెండు మ్యాచులు ఆడాల్సి ఉంది. పంజాబ్ కింగ్స్- ఢిల్లీ క్యాపిటల్స్ గురువారం ధర్మశాలలో మ్యాచ్ జరుగనున్నది.

అలాగే, ఈ నెల మే 11న పంజాబ్ ముంబయి ఇండియన్స్ ధర్మశాలలో మ్యాచ్ జరుగనున్నది. ఈ మ్యాచ్ కోసం ముంబయి అక్కడికి గురువారం చేరుకోవాల్సి ఉంది. అయితే, ధర్మశాల ఎయిర్‌పోర్టు మూసివేత కారణంగా ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలపై ముంబయి దృష్టి సారించింది. చండీగఢ్ ఎయిర్‌పోర్టు సైతం మూసివేయడంతో జట్టు మొదట ఢిల్లీకి చేరుకొని.. రోడ్డు మార్గం ద్వారా ధర్మశాలకు వెళ్లే అవకాశాలున్నాయి. దాంతో జట్టు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. అయితే, దీనిపై ముంబయి ప్రకటించలేదు. రేపు జరగాల్సిన మ్యాచ్ కోసం ఢిల్లీ ఇప్పటికే ధర్మశాలకు చేరుకుంది. అయితే, ఢిల్లీ ఆదివారం అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో తలపడాల్సి ఉంది. జట్ల ప్రయాణంపై ప్రస్తుతం అనిశ్చితి ఉందని.. జట్లతో చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

పాకిస్తాన్‌తో ఉద్రిక్తత నేపథ్యంలో షెడ్యూల్‌పై ప్రభావం పడుతుందా? అన్న ప్రశ్నకు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పందించారు. కేంద్రం మార్గదర్శకాల దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. పరిస్థితిని బీసీసీఐ గమనిస్తుంద ని.. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడే నిర్ణయం తీసుకుంటా మన్నారు. ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని వివరణ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించిన భారత్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. ఈ క్రమంలో కనీసం 18 విమానాశ్రయాలను కేంద్రం మూసివేస్తూ నిర్ణయం తీసుకున్నది. శ్రీనగర్, జెహ్, జమ్మూ, అమృత్సర్, పఠాన్‌కోట్, చండీగఢ్, జోధ్‌పూర్, జైసల్మేర్, సిమ్లా, ధర్మశాల, జామ్‌నగర్ ఉన్నాయి.

# పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఢమాల్

## మన మార్కెట్లు కూల్
## 105 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
## 34 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ




**ముంబై:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత భద్రతా దళాలు 'ఆపరేషన్ సింధూర్' పేరిట చేపట్టిన దాడులు పాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌ను కుదిపేశాయి. అయితే, ఈ పరిణామాలు భారత స్టాక్ మార్కెట్లపై పెద్దగా ప్రతికూల ప్రభావం చూపలేకపోయాయి. మన సూచీలు లాభాలతో ముగిశాయి. భారత్ కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడం, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో పాకిస్థాన్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేయకపోవచ్చన్న అంచనాలు భారత మార్కెట్లకు ఊతమిచ్చాయి. దీనికి తోడు విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనపడటం, అమెరికా, చైనాలలో వృద్ధి మందగించడం, ముడిచమురు ధరలు తగ్గడం వంటి అంశాలు మన సూచీలు నిలదొక్కుకోవడానికి దోహదపడ్డాయి. ఆరంభంలో కొంత ఒడిదొడుకులకు లోనైనప్పటికీ, సెన్సెక్స్ 105 పాయింట్ల లాభంతో 80,746 వద్ద, నిఫ్టీ 34 పాయింట్ల లాభంతో 24,414 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. మరోవైపు, భారత దాడుల వార్తలతో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఇండెక్స్ కరాచీ-100 ఆరంభంలోనే సుమారు 6 శాతం కుప్పకూలి, 6,272 పాయింట్లు నష్టపోయింది. మన మార్కెట్లు ముగిసే సమయానికి, పాక్ స్టాక్ మార్కెట్ 3,470 పాయింట్ల (3.09%) నష్టంతో 1,10,063 వద్ద ట్రేడ్ అవుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ నుంచి ప్రతిఘటన ఉంటుందన్న అంచనాలతో ఇప్పటికే పాక్ సూచీ నష్టాల్లో కొనసాగుతుండగా, తాజా దాడులు మరింత దెబ్బతీశాయి.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్-440 బైక్ విక్రయాలు బంద్..!

**ఆందోళన వాహనదారులు..!**



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్ అమ్మకాలను నిలిపివేసింది. ఐదు నెలల కింద లాంచ్ చేసిన ఈ బైక్ ఇంజిన్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయని.. అందుకే విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో ఈ మోడల్ బైక్‌ని కొనుగోలు చేసిన వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్‌ని రూ.2.08లక్షలకు (ఎక్స్‌షోరూం) ధరతో మార్కెట్‌లోకి లాంచ్ చేసింది.

మార్కెట్‌లో ఈ బైక్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. తాజాగా ఈ బైక్‌లో ఇంజిన్ కీలక భాగంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తున్నది. స్క్రామ్ 440 ఇంజిన్‌లోని మాగ్నెటిక్ కాయిల్‌లో అమర్చే 'వుడ్రఫ్ కీ' భాగంలో లోపాన్ని గుర్తించింది. దీని కారణంగా బైక్ కొంత దూరం వెళ్లాక ఆపిన సమయంలో తిరిగి స్టార్ కావడం లేదంటూ పలువురు ఫిర్యాదు చేశారు.

ఇంజిన్ నడుస్తున్న సమయంలో మధ్యలో ఆగిపోవడం వంటి సమస్యలు ఏం లేవని.. కేవలం ఒకసారి ఇగ్నిషన్ స్విచ్ ఆఫ్ చేశాక తిరిగి ఇంజిన్ ప్రారంభం కాకపోవచ్చని సమాచారం. దీన్ని గ్రహించిన కంపెనీ స్క్రామ్ 440 అమ్మకాలు, బుకింగ్స్, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే విక్రయించిన బైక్‌లో సమస్య తలెత్తిన, లోపాలు లేని బైక్‌లకు సైతం వుడ్రఫ్ కీలను పంపే ప్రక్రియను కంపెనీ ప్రారంభించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాటిని సర్వీస్ సెంటర్ల ద్వారా బైక్‌లకు ఉచితంగానే అమర్చనున్నట్లు కంపెనీ వర్గాలు చెప్పాయి.

ఇప్పటి వరకు కంపెనీ ఉత్పత్తి చేసిన స్క్రామ్ 440 మోడల్‌లో కేవలం రెండుశాతం బైక్‌లలో మాత్రమే ఈ సమస్య ఉన్నట్లు అంచనా. వినియోగదారుల భద్రత, రైడింగ్ అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుందని సంబంధిత వర్గాలు తెలిపారు. మళ్లీ బైకల బుకింగ్, డెలివరీ ఎప్పుడు పునః ప్రారంభిస్తుందనేది కంపెనీ ప్రకటించలేదు. కంపెనీ సమస్య ఉన్న బైక్‌లను సరి చేసిన తర్వాతనే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా స్పందించలేదు.

# మళ్లీ సీన్ రివర్స్..బంగారం ధరల్లో ఊహించని మార్పు..!



**న్యూఢిల్లీ:** బుధవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.9,847లకు చేరుకుంది. అదే క్రమంలోనే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. రూ.9,026లు పలుకుతోంది. ఇక,18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రు.7,385లకు అమ్ముడవుతోంది.

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470 వద్దకు చేరింది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,410కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,620 వద్ద కొనసాగుతుంది. కోల్‌కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470కు చేరింది. బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది. ఇకపోతే, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశీయ మార్కెట్లో వెండి ధర గ్రాముకు రూ.107.80 లు కాగా, కిలో వెండి ధర రూ.1,07,800.

బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఇది లాభదాయకం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. కానీ, ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్, వచ్చే పండుగల నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి మాత్రం ఇది ఒక రకంగా చెప్పాలంటే షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు అంటున్నారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభం అయింది. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్రవాద శిక్షిణా శిబిరాల పైన భారత వైమానిక దళం దాడులు చేసింది. దీంతో దక్షిణాసియాలో యుద్ధం ప్రారంభం అయింది. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై కూడా భారీగానే కనిపించే అవకాశం ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధర భారీగా పెరిగే అవకాశం కూడా ఉందని అంటున్నారు.

# వినోదాత్మక చిత్రం సింగిల్

## నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

టాకీస్: 'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను



ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



## ఓటీటీలోకి వచ్చేస్తున్న

# నితిన్ రాబిన్‌హుడ్

**టాకీస్:** 'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి,




సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? అంతర్జాతీయ స్థాయిలో వ్యాపా రం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్ కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

## బాలీవుడ్ నటుడు అమీర్‌తో

# అల్లు అర్జున్ భేటీ



**టాకీస్:** బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర చిత్రం తీస్తామని వెల్లడించిన మహా సీఎం

**టాకీస్:** ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు



చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది.

# తెలుగు వెబ్ సిరీస్‌లోకి కోవై సరళ

టాకీస్: లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్‌తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్



లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.

## రెట్రో లుక్‌లో అంచనాలు పెంచేస్తున్న 'భాగ్యశ్రీ బోర్సే'

టాకీస్: దుల్కర్ సల్మాన్ హీరోగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. ఆ సినిమా పేరు 'కాంత'. ఈ సినిమా నుంచి దుల్కర్ ఫస్ట్ లుక్ రిలీజై ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. 1950 నాటి స్టైల్ లో దుల్కర్ చాలా కొత్తగా కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. కాంత ఫస్ట్ లుక్ వచ్చినప్పటి నుంచి ఈ సినిమాపై అందరికీ అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలను ఏ మాత్రం తగ్గకుండా రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ కాంత సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సినిమాపై ఇంట్రెస్ట్ ను, హైప్‌ను పెంచడానికి చిత్ర యూనిట్ ఎప్పటికప్పుడు కాంత మూవీకి సంబంధించిన అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఆ సినిమా నుంచి కీలక నటుల లుక్స్ ను రిలీజ్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా కాంత సినిమాలోని హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే లుక్ ను రిలీజ్ చేసింది. ఇవాళ భాగ్యశ్రీ బోర్సే పుట్టినరోజు కానుకగా ఆమెకు బర్త్ డే విషెస్ తెలియచేస్తూ మేకర్స్ ఈ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో భాగ్యశ్రీ తనకు సరిగ్గా సూటయ్యే లుక్ లో ఎంతో అందంగా కనిపించింది. చీర కట్టు, గాజులు, బొట్టుతో అచ్చతెలుగమ్మాయిలా భాగ్యశ్రీ ఈ పోస్టర్ లో దర్శనమిచ్చింది. 1950 కాలం నాటి పాత్రలో భాగ్యశ్రీ భలే ఒదిగిపోయింది. కాంతలోని భాగ్యశ్రీ లుక్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.




Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.




# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 08-05-2025 | సంపుటి - 24 | సంచిక - 06 | రూ : 4 | పేజీలు: 8


## ఓఎంసీ కేసులో... ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి చుక్కెదురు

- అక్రమ మైనింగ్ కేసు నుంచి ఆమెకు విముక్తి కల్పిస్తూ...
- తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసిన సుప్రీంకోర్టు
- పిటిషన్‌పై మళ్లీ విచారించి 3 నెలల్లోపు ఉత్తర్వులివ్వాలని ఆదేశం



2లో





## స్వదేశాన్ని గాలికొదిలి.. భారత్‌పై ద్వేషంతో..!

- ఉగ్రవాదానికి పాక్ ఊపిరి
- సరిహద్దులు దాటించి శిక్షణ

**మే 7, హైదరాబాద్:** తమ పిల్లల చదువుల కోసం బడులు నిర్మించలేదు గానీ కశ్మీర్ కోసం 'ఉగ్రవాద పాఠశాలలు' నడిపారు. తమ దేశప్రజల జీవితాలను బాగుపరిచే ప్రణాళికలు రచించలేదు గానీ కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోడానికి రూ.లక్షల కోట్లు వెచ్చించారు. తమ ప్రజలకు మంచినీరు, కరెంటు, రోడ్లులాంటి కనీస సదుపాయాలు కల్పించలేదు గానీ కశ్మీర్‌లో మిలిటెంట్లపై ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు! ఇదీ... ఆది నుంచీ పాకిస్థాన్ నిర్వాకం! 1947లో విడిపోయిన నాటి నుంచి నేటి దాకా భారతదేశంపై పాకిస్థాన్ ప్రత్యక్ష, పరోక్ష యుద్ధం చేస్తునే ఉంది. ప్రత్యక్ష యుద్ధాల్లో భారత్‌తో ఘోరంగా ఓడిపోయిన పాక్... ఆ తర్వాతి నుంచి దొంగదెబ్బ తీయడానికి నడుం బిగించింది. కశ్మీర్‌లో ఉగ్రవాదానికి ఊపిరిపోస్తూ ప్రజల్ని ఇబ్బందుల పాల్జేస్తోంది. ఆపరేషన్ టొపాక్: సైన్యాధికారి జనరల్ మహమ్మద్ జియా ఉల్ హక్ ఆదేశాలతో పాకిస్థాన్ గూఢచారి సంస్థ (ఐఎస్ఐ) 1988లో ఆపరేషన్ టొపాక్‌ను ఆరంభించింది.

తరువాయి 2లో

## దద్దరిల్లిన కర్రెగుట్టలు..

- ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టుల మృతి
- 18 మృతదేహాల స్వాధీనం
- కొనసాగుతున్న కూంబింగ్

**మే 7, వెంకటాపురం:** భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులతో కర్రెగుట్టలు ఎర్రబారాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు ఠాణా పరిధిలోని ఈ

తరువాయి 2లో





## యుద్ధం వచ్చినా మేం సిద్ధమే..!

- హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్'
- 12 శాఖల ఆధ్వర్యంలో ఐదు చోట్ల మాక్‌డ్రిల్
- స్వచ్ఛందంగా పాల్గొన్న పౌరులు

**మే 7, మెహదీ పట్నం,** కాచిగూడ, వెస్ట్‌మారేడ్‌పల్లి, ఐఎస్ సదన్, నాచారం: ప్రజలంతా తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఒక్కసారిగా సైరన్ మోగింది. అంతే ఇళ్లలో దీపాలు ఆర్పేశారు. భారీ భవనాల్లో ఉన్నవారంతా సెల్లార్లలోకి పరుగులు తీశారు. యువతీ, యువకులంతా కలిసి వృద్ధులను, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ఇదంతా... పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌర సన్నద్ధతపై బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఆపరేషన్ అభ్యాస్'లో భాగంగా జరిగింది. వైమానిక దాడుల అనంతరం ఏర్పడే ప్రతికూల పరిస్థితులు, పౌరుల స్పందన, సురక్షిత ప్రదేశాల గుర్తింపు తదితరాలపై సికింద్రాబాద్, నానల్‌నగర్ (మెహిదీపట్నం), మల్లాపూర్, చంపాపేట, కాచిగూడ రైల్వేస్టేషన్‌లలో నిర్వహించిన సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ విజయవంతమైంది. జీహెచ్ఎంసీ పరిధిలోని కూడళ్లు, అనేక ప్రాంతాల్లో అధికారులు రెండు నిమిషాలపాటు సైరన్ మోగించారు. యుద్ధ సమయంలో పౌరులు పాటించాల్సిన నియమాలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రజలకు వివరించారు. ఎత్తైన భవనాలు లక్ష్యంగా దాడులు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను డమ్మీ బాంబులను ఉపయోగించి సూచించారు. సంఘ విద్రోహ శక్తులు ఎత్తైన భవనాల్లోకి చొరబడి కాల్పులు చేసినప్పుడు... అక్కడ ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తున్న దృశ్యాలను ప్రదర్శించారు. మొత్తం 12 శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ

తరువాయి 2లో

## ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం



- అత్యవసర సేవల ఉద్యోగుల సెలవులు రద్దు
- ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు
- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- నేడు సంఘీభావ ర్యాలీ

2లో

## తొలి వారం తెలంగాణ పరిచయం

- 17 నుంచి అసలైన పోటీలు
- క్రీడా నైపుణ్యాలు, అందం, ప్రతిభ, వ్యక్తిత్వం, సామాజిక నిబద్ధతపై పరీక్షలు
- ఇదీ 'మిస్ వరల్డ్' పోటీల తీరూతెన్నూ..

2లో



## ఉగ్రమూకపై రుద్రతాండవం

- భారత విజయ సిందూరం
- మసూద్ అజార్ కుటుంబం అంతం
- 80 మంది ఉగ్రవాదుల హతం
- 31 మంది అని ప్రకటించిన దాయాది దేశం
- 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం
- స్వయంగా పర్యవేక్షించిన ప్రధాని మోదీ

**మే 7, ఢిల్లీ:** ఉగ్ర మూకలపై భారత్ ఉరిమింది. అర్ధరాత్రి రుద్ర నేత్రం తెరిచింది. మహిళల మంగళ సూత్రాలను తెంపేసిన ముష్కర మూకల పీచమణిచింది. ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పింది. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్న వేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. మన సరిహద్దులకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంత భారీ స్థాయిలో దాడులు చేసినా తన బాధ్యతను భారత్ మరిచిపోలేదు. ఎక్కడా పాక్ సైనిక స్థావరాలపైగానీ, పౌరుల నివాసాలపైగానీ దాడి చేయలేదు. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడలేదు. ప్రపంచానికి ముప్పుగా ఉన్న ఉగ్రవాద మూలాలను పెకలించడానికే ప్రాధాన్యమిచ్చింది. ఈ మొత్తం ఆపరేషన్‌ను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. దాడుల అనంతరం క్యాబినెట్ సమావేశం నిర్వహించిన ఆయన.. భారత సైన్యం జరిపిన విజయవంతమైన దాడులను ప్రశంసించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి పరిస్థితిని వివరించారు. మరోవైపు సంయమనం పాటించాలని భారత్, పాక్‌లకు ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి.

తరువాయి 2లో



# ఉగ్రమూకపై రుద్రతాండవం..

(మొదటిపేజీ తరువాయి)

పగలు త్వరగా చల్లారాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభిప్రాయపడ్డారు. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ పలు దేశాల ప్రతినిధులకు దాడులకు సంబంధించిన సమాచారం ఇచ్చారు. ఇక దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాక్.. భారత్‌లోని పౌరులను లక్ష్యంగా చేసుకుని సరిహద్దుల్లో కాల్పులు జరిపింది. ఈ ఘటనల్లో 13 మంది మరణించారు.

## 25 నిమిషాల్లో..

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని(పీవోకే) జైషే మహమ్మద్, లష్కరే తయ్యిబా ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక భారత సైన్యం విరుచుకుపడింది. 1.05 నుంచి 1.30దాకా 25 నిమిషాలపాటు క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల ద్వారా 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దాడికి సంబంధించిన వివరాలను విదేశాంగశాఖ కార్యదర్శి విక్రం మిస్రీతోపాటు ఆర్మీ సిగ్నల్ కోర్‌కు చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ, వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ బుధవారం ఉదయం మీడియాకు వివరించారు. చరిత్రలో తొలిసారి సైనిక ఆపరేషన్ వివరాలను మహిళా అధికారులు వెల్లడించడం విశేషం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ప్రకటనకు అనుగుణంగానే.. పహల్గాం ఉగ్ర దాడి దోషులు, ఉగ్ర స్థావరాల నిర్వాహకులు, వారికి ఆర్థిక సాయం చేసేవారు, స్పాన్సర్ చేసేవారిని లక్ష్యంగా చేసుకున్నామని మిస్రీ తెలిపారు. ఉగ్ర దాడికి పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలనూ పాక్ చేపట్టకపోవడంవల్లే ఈ దాడులు చేశామని స్పష్టం చేశారు.

దాడులు చేసిన 15 నిమిషాల తర్వాత రక్షణశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. కొంత సేపటి క్రితం.. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని, పాక్, పీవోకేల్లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని వెల్లడించింది.

* పాక్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడుతుందనే ఉద్దేశంతో గగనతల రక్షణ వ్యవస్థను భారత్ క్రియాశీలం చేసింది. దాడి జరిగిన అనంతరం భారత్ మాతా కీ జై అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. న్యాయం జరిగింది.. అంటూ భారత ఆర్మీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది.
* ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి శిక్షణనిచ్చిన శిబిరాలు ధ్వంసమయ్యాయి.
* గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
* ప్రధాని మోదీ మూడు దేశాల విదేశీ పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఆయన క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది.
* పారామిలిటరీ దళాలకు కేంద్రం సెలవులను రద్దు చేసింది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రావాలని ఆదేశించింది.
* శ్రీనగర్, జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, ధర్మశాల, లేహ్ తదితర 25 విమానాశ్రయాలను భారత్ మూసివేసింది. దేశీయంగా 300కు పైగా విమానాలు రద్దయ్యాయి. ఎయిరిండియా, ఇండిగోతోపాటు కొన్ని అంతర్జాతీయ సర్వీసులూ రద్దయ్యాయి.
* కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీకి జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరయ్యారు.

దాడులు జరిగిన తర్వాత పాక్ సైన్యం అధికార ప్రతినిధి అహ్మద్ షరీఫ్ మీడియాతో మాట్లాడారు. కోట్లీ, ముజఫరాబాద్, బహావల్‌పుర్‌లలో భారత్ క్షిపణి దాడులు చేసిందని చెప్పారు. భారత్ తన భూభాగంలో నుంచే 6 ప్రాంతాల్లో దాడులు చేసిందని తెలిపారు. ఈ దాడుల్లో 31 మంది మరణించారని, 57 మంది గాయపడ్డారని వెల్లడించారు. బహావల్‌పుర్‌లోని సుభాన్ భవనంపై జరిగిన దాడిలో 13 మంది మరణించారని, 37 మంది గాయపడ్డారని తెలిపారు. ముజఫరాబాద్‌లో బిలాల్ భవనం లక్ష్యంగా దాడి జరిగిందని వెల్లడించారు. ఇక్కడ ముగ్గురు మరణించారని, ఇద్దరు గాయపడ్డారని వివరించారు. కోట్లీలో అబ్బాస్ భవనంపై జరిగిన దాడిలో ఇద్దరు మరణించారని తెలిపారు. మురీద్కేలోని ఉమాల్కురా భవనంపై జరిగిన దాడిలో ముగ్గురు హతమయ్యారని చెప్పారు. సియాల్‌కోట్‌లో ప్రాణ నష్టం జరగలేదని వెల్లడించారు. సరిహద్దుల్లో భారత్ జరిపిన కాల్పుల్లో ఐదుగురు పౌరులు మరణించారని తెలిపారు. నీలం జెలుం ప్రాజెక్టును భారత్ లక్ష్యంగా చేసుకుందని, ఇది ప్రమాదకర పరిణామమని వ్యాఖ్యానించారు. భారత్ దాడుల సమయంలో పాక్ గగనతలంలో 57 జాతీయ, అంతర్జాతీయ విమానాలు ఉన్నాయని తెలిపారు.

48 గంటలపాటు పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది.

దాడుల నేపథ్యంలో బుధవారం భారత దౌత్యవేత్తను విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించిన పాకిస్థాన్.. తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దాడుల్లో మహిళలు, పిల్లలు మరణించారని తెలిపింది.

భారత్ దాడుల నేపథ్యంలో పాక్ జాతీయ భద్రతా మండలి సమావేశం ప్రధాని షెహబాజ్ అధ్యక్షతన జరిగింది. ఐరాస ఆర్టికల్ 51 ప్రకారం.. దాడులపై స్పందించే అధికారం తమకు ఉందని సమావేశం స్పష్టం చేసింది. భారత్‌పై ప్రతి దాడులు చేసే అధికారాన్ని పూర్తిగా సైన్యానికి కట్టబెట్టింది.

భారత్ దాడుల్లో 31 మంది మరణించారని, 57 మంది గాయపడ్డారని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది.

బహావల్‌పుర్‌లోని జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయంపై జరిగిన క్షిపణి దాడిలో తన కుటుంబ సభ్యులు 10 మందితోపాటు నలుగురు సహాయకులు మరణించారని ఆ సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ ధ్రువీకరించాడు.

పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. 3,559 పాయింట్ల దాకా (3.3%) నష్టపోయింది.

భారత్ దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో బుధవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

# స్వదేశాన్ని గాలికొదిలి..భారత్‌పై ద్వేషంతో..!

కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచి పోషించటం, నిరంతరం కశ్మీర్‌ను రగులుస్తూ ఉంచటం దీని ఉద్దేశం! అప్పటికే అఫ్గానిస్థాన్‌లో అమెరికా సోవియట్ యూనియన్‌తో ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది. అందులో భాగంగా గెరిల్లా, ఉగ్రవాద ఎత్తుగడల్లో అమెరికా గూఢచారి సంస్థ (సీఐఏ) పాకిస్థాన్ ఐఎస్ఐ సాయం తీసుకుంది. రష్యా దళాలపై ఎక్కుపెట్టడం కోసమని అఫ్గాన్‌లోని ముజాహిదీన్‌లకు అమెరికా ఆయుధాలు ఇచ్చింది. వీటిలో దాదాపు 60 శాతాన్ని పాకిస్థాన్ ఐఎస్ఐ కొట్టేసింది. అంతేగాకుండా... 1989లో అఫ్గాన్ నుంచి రష్యా వెనక్కి వెళ్లినప్పుడు వదిలేసిన ఆయుధాలూ అందుబాటులోకి వచ్చాయి. వీటన్నిటినీ కశ్మీర్‌లో ఉగ్రవాదానికి మళ్లించడం పాకిస్థాన్‌కు సులభమైంది. వీటికి తోడు అఫ్గాన్‌లో మత్తుమందు అక్రమ రవాణా ద్వారా, ఇతర దేశాల్లోని ముస్లింల నుంచి వచ్చిన విరాళాలు, సరిహద్దుల్లో స్మగ్లింగ్ ద్వారా వచ్చిన సొమ్మూ... కశ్మీర్‌లో ఉగ్రవాదం వేళ్లూనుకునేలా చేసింది. ఇదే సమయంలో 1987లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన భారీ రిగ్గింగ్, ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వ అవినీతి, అసమర్థతపై ప్రజల్లో అసంతృప్తి... ఆజాదీ నినాదాలు... పాకిస్థాన్‌కు కలిసి వచ్చాయి. స్థానిక కశ్మీరీ యువకులను తనవైపు తిప్పుకోవడం ద్వారా ఉగ్రవాదానికి పాదులు వేసింది. సరిహద్దులు దాటించి వారికి తమ సైనికులతో, అఫ్గాన్ ముజాహిద్దీన్‌లతో శిక్షణ ఇప్పించింది. మరోవైపు... జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్), ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్‌లాంటి రాజకీయ సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. కానీ అవి అనుకున్నంత దూసుకుపోకపోవడంతో... అఫ్గానిస్థాన్, పశ్చిమాసియా, ఆఫ్రికాల నుంచీ కిరాయి విదేశీ ఉగ్రమూకలను రంగంలోకి దించింది. లష్కరేలాంటి కరడుకట్టిన టెర్రరిస్టు సంస్థల ఏర్పాటుతో ఉగ్ర ఉన్మాదాన్ని పెంచింది పాకిస్థాన్!

### * ఏటా ఒక్కో ఉగ్రవాదిపై 10లక్షల డాలర్లు...

'90ల్లో కశ్మీర్‌లో ఉగ్రవాదుల సంఖ్య 2 వేల నుంచి 5 వేల దాకా ఉండేది. అయితే... 2001 తర్వాత సరిహద్దుల్లో కంచె, ఇతర అధునాతన సెన్సర్ వ్యవస్థల ఏర్పాటుతో మిలిటెంట్ల చొరబాటు కష్టమైంది. దీంతో... కశ్మీర్ కాష్టాన్ని రగులుస్తూ ఉంచడానికి సగటున 250300 మంది ఉగ్రవాదులు అందుబాటులో ఉండేలా పాకిస్థాన్ లక్ష్యంగా పెట్టుకుంది. సౌత్ ఏషియన్ టెర్రరిజం పోర్టల్ (ఎస్ఏపీటీ) ప్రకారం... ఏటా ఒక మిలిటెంట్‌పై పాకిస్థాన్ 10 లక్షల డాలర్లు వెచ్చిస్తోంది.

# యుద్ధం వచ్చినా మేం సిద్ధమే..!

(మొదటిపేజీ తరువాయి)

కసరత్తును కమాండ్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్... కంటోన్మెంట్ మారేడ్‌పల్లిలోని జీహెచ్ఎంసీ మైదానం పరిసరాల్లో ఉదయం దాడి జరిగితే సురక్షిత ప్రాంతాలను వెతుక్కోవడం, రాత్రి జరిగితే దీపాలు, విద్యుత్ ఉపకరణాలను ఆర్పేయడం, కిటికీలు, తలుపులు మూసేయడం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 200 మందికిపైగా ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. నానల్‌నగర్‌లోని... అవలాన్ అపార్ట్‌మెంట్ వద్ద భద్రతా సిబ్బంది అందుబాటులోలేని సమయంలో పౌరులే ఒకరికొకరు ఎలా సాయం చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు. మల్లాపూర్‌లోని... మైఫ్లవర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో ఉగ్రమూకలు దాక్కోవడం, విచక్షణా రహితంగా బాంబులను విసరడం, ప్రజలంతా భయంతో పరుగులు తీయడం, ఉగ్రమూకలను సైనికులు మట్టుబెట్టడం వంటి సన్నివేశాలను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. చంపాపేట ట్విన్ టవర్స్‌లో... సైరన్ మోగగానే అపార్ట్‌మెంట్ వాసులు సెల్లార్‌లోకి వెళ్లిపోయారు. కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతమంతా... బాంబుల మోతలు, క్షతగాత్రుల హాహాకారాలతో మార్మోగింది. రైల్వే రక్షక దళం, పోలీసులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో పౌరులను రక్షించే విధానాన్ని, గాయపడిన వారిని తరలించే తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు.

# తొలి వారం తెలంగాణ పరిచయం

హైదరాబాద్: గ్రామీణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు 'మిస్ వరల్డ్ 2025' పోటీలను అవకాశంగా మలచుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ గ్రామీణ, సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని చాటిచెప్పడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీల ఈవెంట్‌లో రాష్ట్రంలోని గ్రామీణ పర్యాటకాన్ని హైలైట్ చేయనున్నారు. మిస్ వరల్డ్ అసలు పోటీలు ఈ నెల 17 నుంచి మొదలుకానున్నాయి. దాదాపు 110 దేశాల నుంచి వస్తున్న అందగత్తెలు తొలి వారమంతా తెలంగాణలో రెండు బృందాలుగా విడిపోయి పర్యటించనున్నారు. మన చారిత్రక కట్టడాలు, సంస్కృతిని వీరికి పరిచయం చేస్తారు. ఆ తర్వాతే అసలుసిసలు పోటీ మొదలవుతుంది. అందాల పోటీల వేడుకల ప్రారంభానికి ఇంకా రెండు రోజుల సమయమే ఉండటంతో వివిధ దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. మంగళవారం వరకు 28 మంది రాగా.. బుధవారం 40 మందికి పైగా.. కజఖ్‌స్థాన్, సింగపూర్, డెన్మార్క్, కెన్యా, శ్రీలంక, బెల్జియం తదితర దేశాల సుందరీమణులు వచ్చారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలతో వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా స్వాగతం పలికింది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభించనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు పోటీదారులు స్టేడియంలో రిహార్సల్స్ చేస్తారని సమాచారం.

## క్రీడలతో షురూ..

మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీలు ఈ నెల 17న గచ్చిబౌలిలో ప్రారంభం కానున్నాయి. ఫిట్‌నెస్, ఆరోగ్యం, సానుకూల దృక్పథం, క్రీడానైపుణ్యాల వంటివి పరీక్షిస్తారు. క్రికెట్, ఫుట్‌బాల్, షూటవుట్, షటిల్ రన్, హాకీ షూటవుట్, 400 మీటర్ల రేస్ వంటి అంశాల్లో పోటీలుంటాయి. ఈ నెల 20, 21 తేదీల్లో టీ హబ్ వేదికగా కాంటినెంటల్ ఫైనల్ పోటీలు జరుగుతాయి. ఇందులో విజేతలైనవారు ఆయా ఖండాల తరపున ఫైనల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు.

శిల్పాకళా వేదిక కేంద్రంగా ఈ నెల 22న టాలెంట్ ఫినాలే ఉంటుంది. పోటీదారుల అందం, ప్రతిభ వంటి అంశాలను పరీక్షిస్తారు. ఈ నెల 23న హెడ్ టు హెడ్ ఛాలెంజ్‌లో 'బ్యూటీ విత్ ఏ పర్పస్' అనే అంశంలో పోటీదారులు సామాజికాంశాలపై తమ నిబద్ధతను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించనున్నారు. ట్రైడెంట్ హోటల్‌లో ఈ పోటీలు జరుగుతాయి. ఈ నెల 10న ప్రారంభ వేడుక దగ్గర్నుంచి 31న జరిగే ముగింపు వరకు 28 కార్యక్రమాలు నిర్వహిస్తుండగా... పరిమితంగా మాత్రమే సామాన్యులు పాల్గొనే అవకాశం ఉంది. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభ వేడుక, ఇండోర్ స్టేడియంలో జరిగే క్రీడా పోటీలకు హాజరు కావొచ్చు. 24న హైటెక్స్‌లో జరిగే జ్యుయలరీ ఫ్యాషన్ షోను వీక్షించేందుకు సామాన్యులకు అవకాశం ఉంటుందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

# ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం

''హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర కట్టుదిట్టమైన భద్రత చేపట్టాలి. ఐటీ సంస్థల దగ్గర పటిష్ఠ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పాత నేరస్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాలి. హైదరాబాద్ నగరంలో పోలీసుల అప్రమత్తత చాలా ముఖ్యం. అవసరమైతే శాంతి కమిటీలతో మాట్లాడండి'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ''మనమంతా దేశ సైన్యంతో ఉన్నామనే సందేశం ఇవ్వాలి. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులందరూ అందుబాటులో ఉండాలి. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేయండి. మీడియా, సోషల్ మీడియాలో ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు చేపట్టండి'' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దేశ రక్షణలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతంగా, డిఫెన్స్ విభాగాలకు స్థావరంగా ఉన్నందున.. తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అన్ని విభాగాలకు దిశానిర్దేశం చేశారు. మాక్ డ్రిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ''ఎవరూ భయభ్రాంతులకు గురికావద్దు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాలుంటే వెంటనే పోలీసు విభాగానికి ఫిర్యాదు చేయండి. వైద్యం, పౌరసరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవలు అందించే విభాగాలు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబరు ఇవ్వాలి. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా వచ్చి నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోండి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించండి.

## ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ పెట్టండి

ఫేక్ న్యూస్, వదంతులు ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపండి. వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయండి. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు.. సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి. ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచాలి'' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడి నుంచి బయటకు వచ్చిన సీఎం... బయట ఎండలో ఉన్న పాత్రికేయులను చూసి కాన్వాయ్‌ను ఆపారు. జర్నలిస్టులతో కాసేపు మాట్లాడారు. ''ఆపరేషన్ సిందూర్‌ను చూసి ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. ప్రతి భారతీయుడు ఆర్మీకి బాసటగా నిలవాలి. సీఎంగా నా బాధ్యత నిర్వర్తిస్తున్నా. రాజకీయాలు కాదు.. దేశం ముందు. దేశంలోకి వచ్చి చంపుతుంటే చూస్తూ ఊరుకుంటే ఎలా? అన్ని విభాగాలను అప్రమత్తం చేశాం'' అని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, ఇతర పోలీసు, స్థానిక మిలిటరీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకూ జరగనున్న ఈ ర్యాలీలో సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు, పలువురు నేతలు పాల్గొంటారు.

# దద్దరిల్లిన కర్రెగుట్టలు

(మొదటిపేజీ తరువాయి)

గుట్టల్లో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి, హోంమంత్రి విజయశర్మ ఈ ఎదురుకాల్పుల ఘటనను ధ్రువీకరించారు. డ్రోన్ కెమెరాలు, వైమానిక దళ హెలికాప్టర్లు, ఇతర అత్యాధునిక సాంకేతికతతో మావోయిస్టుల కదలికలను గుర్తించి.. బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు 18 మంది మావోయిస్టుల మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. భీకర ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. దిల్లీ నుంచి సీఆర్పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్, ఛత్తీస్‌గఢ్ నక్సల్స్ ఆపరేషన్ ఏడీజీ వివేకానంద సిన్హా, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆ ప్రాంతంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో విస్తరించిన కర్రెగుట్టల ప్రాంతంలో గత నెల 22న ప్రారంభమైన ఆపరేషన్ 16 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇక్కడ రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందగా.. గత నెల 24న ఎదురుకాల్పుల్లో ముగ్గురు పీఎల్‌జీఏ సభ్యులు మృతి చెందిన సంగతి తెలిసిందే. లొంగిపోవడం మినహా మావోయిస్టులకు మరో మార్గం లేదని ఐజీ సుందర్‌రాజ్ మరోసారి స్పష్టం చేశారు. కర్రెగుట్టల్లోని దోబే, నీలంసాయి, డోలి, తడపలలో తాత్కాలిక బేస్ క్యాంపులను ఏర్పాటు చేసిన భద్రతా బలగాలు.. కీలకమైన మరో కొండ ప్రాంతాన్ని అధీనంలోకి తెచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నాయి. కర్రెగుట్టల్లో ఆపరేషన్‌లో చిత్రీకరించిన వీడియోల్లో తొలిసారి హెవీ మెషీన్ గన్ (హెచ్ఎంజీ)ను గుర్తించినట్లు తెలిసింది.

# ఓఎంసీ కేసులో... ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి చుక్కెదురు

దిల్లీ: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కేసు నుంచి ఆమెకు విముక్తి కల్పిస్తూ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూరు సుమలత నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం 2022లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. శ్రీలక్ష్మి దాఖలుచేసిన డిశ్చార్జి పిటిషన్‌లో హైకోర్టు ఏకపక్షంగా తీర్పును వెలువరించినట్లు సీబీఐ చేసిన వాదనలను పరిగణనలోకి ఈ నిర్ణయం వెలువరించింది. శ్రీలక్ష్మి పిటిషన్‌ను హైకోర్టు మళ్లీ విచారించి, మెరిట్స్ ప్రాతిపదికన నిర్ణయం వెలువరించాలని ఆదేశించింది. ఇందుకోసం మూడు నెలల గడువు విధించింది. ఈ మేరకు జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ రాజేష్‌బిందల్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది.

## సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్..

ఓఎంసీ అక్రమ మైనింగ్ కేసులో సీబీఐ సమర్పించిన ఛార్జిషీట్‌లో తన పేరు లేకున్నా, ఆ తర్వాత అనుబంధ ఛార్జిషీట్‌లో 6వ నిందితురాలిగా చేర్చడాన్ని సవాల్‌చేస్తూ శ్రీలక్ష్మి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. 2006 మే 17 నుంచి 2009 అక్టోబరు 10 వరకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో తాను అధికార దుర్వినియోగానికి పాల్పడి కుట్రపూరితంగా ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి రెండు మైనింగ్ లీజులు కట్టబెట్టినట్లు సీబీఐ మోపిన అభియోగాలను ఆమె అందులో సవాలు చేశారు. శ్రీలక్ష్మి ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ నిందితులకు అక్రమంగా మైనింగ్ లీజులు ఇవ్వడానికి సహకరించి విశ్వాసఘాతుకానికి పాల్పడటంతోపాటు, ప్రభుత్వాన్ని మోసం చేశారని సీబీఐ చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకొని కోర్టు ఆమె డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరు 17న కొట్టేసింది.